వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 22, జనవరి, 2023 | 16 పేజీలు

## సొమ్ము కేంద్రానిది.! సోకు కేసీఆర్ కుటుంబానిది.!




కేంద్ర సహకార శాఖ సహాయమంత్రి బీఎల్.వర్మ 16లో..

## ముత్తిరెడ్డి
# ముతక భాష



2 లో..

- బీజేపి, కాంగ్రెస్ కొడుకులను ఉరికిచ్చి తన్నండి
- ప్రతిపక్షాలపై పరుష పదజాలం
- ప్రజలందరి సాక్షిగా బూతు పురాణం
- అభివృద్ధి పనులపై నిలదీసినందుకు ఆగ్రహం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
గత కొన్ని రోజులుగా బీజేపీపై విమర్శల జల్లు కురిపిస్తున్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తాజాగా తన విమర్శలకు మరింత పదును పెట్టారు. పరుష పదజాలంతో పత్రిపక్ష పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. రాయడానికి వీలులేని మాటలతో విరుచుకుపడ్డారు. ఆయన చేసిన ఘాటు విమర్శలు జనగామ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే చర్చనీయాంశంగా మారాయి. ఓ గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేను గ్రామాభివృద్ధిపై అక్కడి గ్రామస్తులు నిలదీయంతో ముత్తిరెడ్డికి పట్టరాని కోపం వచ్చింది.  దీంతో ఆ కోపాన్ని కేంద్రంలోని బీజేపీతో పాటు రాష్ట్రంలోని పత్రిపక్షమైన కాంగ్రెస్‌పై మళ్లించి బూతు పదజాలంతో అహంకారాన్ని ప్రదర్శించారు.

# ధాన్యం డబ్బేదీ?



2 లో..

- నెల గడచినా రైతులకందని నగదు
- కాటాలతోనే సరిపెట్టుకున్న అధికారులు
- నోరు మెదపని ప్రజా ప్రతినిధులు

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం పుష్కలంగా పండింది దిగుబడి కూడా అశాజనికంగానే వచ్చింది. ఇందులో అధిక దిగుబడి కాకతీయుల కాలంలో నిర్మించిన బయ్యారం మండంలోని బయ్యారం పెద్దచెరువు గార్ల చెరువు కింద దాదాపు 20వేల ఎకరాలలో ధాన్యం పండింది. ప్రభుత్వం కొనుగోలు బాద్యతలను ఐకెపి, సొసైటీలకు అప్పగించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాత్రం తెరిచి చేతులు దులుపుకున్నారు. రైతులు తెచ్చిన ధాన్యం రాశులకు స్థలం చూపించాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల వారిపైననే ఉంటుంది ఎందుకంటే కాంటాలు పెట్టడంవల్ల వచ్చె లాబాలు సొసైటి వాళ్లకు, అదేవిదంగా ఐకెపి వాళ్లకే చెందుతుంది ఈలాబాలు ఎవ్వరికి చెందవు. అయితే బయ్యారం ఊరుబయట సొసైటి వాళ్లు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు గతంలో ఐకెపి వాళ్లు ఈకేంద్రంను నడిపితే వారి నుండి బలవంతంగా ఈసొసైటి వాళ్లు తీసుకున్నారు. సరే మంచిదే కాని గతంలో ఐకెపివాళ్లు రైతులు తమ ధాన్యంను కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసుకోవడానికి స్థలం చూపించారు.

## లారీ-కారు ఢీకొని నలుగురు మృతి



2 లో..

- ఇల్లెందు-మహబూబాబాద్ రహదారిలో సంఘటన
- మృతులందరూ ఫొటో గ్రాఫర్లే
- మరొకరి పరిస్థితి విషమం
- క్షతగాత్రులను హైదరాబాద్ తరలింపు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త : ఇల్లెందు-మహబూబాబాద్ రహదారిలోని కోటిలింగాల క్రాస్ రోడ్డు సమీపంలో శుక్రవారం రాత్రి 10.30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మృతి చెందారు. లారీ-కారు ఎదురెదురుగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఇల్లెందు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు.

### అవినీతికి అడ్డాలుగా
## ప్రభుత్వ కార్యాలయాలు

- లంచం ఇస్తేనే పనులు చేస్తున్న అధికారులు
- లంచాలు ఇవ్వకుంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే

మంగపేట జనవరి21, ప్రభాతవార్త
ములుగు జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏపనులు కావాలన్నా ముడుపులు చెల్లించాల్సిందే. ముడుపులు ఇవ్వకుంటే పనులకు బ్రేకులే. పనులు కావాల్సిన వారు అధికారుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగాల్సిందే. ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్‌లు బిల్లులు కావాలంటే అధికారులను ప్రసన్నం చేసుకోనిదే పని కాదు, శుక్రవారం ఏటూర్‌నాగారం ఐటిడిఏ కార్యాలయంలో ఎసిబీ అధికారులు ఇద్దరు అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం సంచలనం రేపింది.

2లో..

## ఇంకా ఎందరున్నారు?

- ఆరాతీస్తున్న ఏసీబీ అధికారులు
- పనుల బిల్లులు ఆగడంపై కూపీ లాగుతున్న ఏసీబీ
- ఐటీడీఏ చరిత్రలో ఏసీబీ దాడులు ఇదే ప్రథమం




తాడ్వాయి, ప్రభాతవార్త :
దళారులతో కుమ్మక్కై నిధులను పక్కదారి పట్టిస్తూ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా అవినీతికి పాల్పడిన అధికారులను ఏసీబీ పట్టుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది.

2లో..

# ముత్తిరెడ్డి ముతక భాష

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నత పదవిలో ఉన్న ఎమ్మెల్యే తిట్ల దండకం అందుకోవడంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు.

**- ఉరికిచ్చి తన్నాలంటూ..**

జనగామ మండలంలోని గానుగుపహడ్ గ్రామంలో రూ.కోటి 50 లక్షలతో బీటీ, సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఆయనకు విన్నవించారు. గ్రామాభివృద్ధిపై కొందరు నిలదీయడంతో ఒక్కసారిగా ఎమ్మెల్యే అసహనానికి లోనయ్యారు. వెంటనే కేంద్ర ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదంటూ అసభ్య పదజాలంతో దూషించారు. తమ వద్ద అభివృద్ధి చేసేందుకు రూపాయి లేదన్నారు. రాష్ట్రానికి వచ్చే నిధులు ఇవ్వడం లేదని, ఆ నిధులు తెచ్చేందుకు బీజేపీ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలని చెప్పారు. బీజేపీ నాయకులను నిలదీయాలని, ఊర్లోకి రానివ్వద్దని గ్రామస్తులకు పిలుపునిచ్చే క్రమంలో రాయరాని పదాలను వాడారు. మన నిధులను యూపీ, గుజరాత్, బీహార్‌కు తరలిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. కొడుకులను ఉరికిచ్చి కొట్టాలంటూ తన స్థాయి దిగజారి మాట్లాడడంతో గ్రామస్తులు ఆశ్చర్యపోయారు. అంతటితో ఆగకుండా కాంగ్రెస్ నాయకులను సైతం బండ బూతులు తిట్టారు. ఎవరైనా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కనిపిస్తే తన్నాలంటూ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తిట్ల దండకంపై బీజేపీ, కాంగ్రెస్ నాయకులతో పాటు సామాన్యులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



# ధాన్యం డబ్బేదీ?

(మొదటి పేజీ తరువాయి..)

కాని ఈసారి మాత్రం సొసైటి వాళ్ల స్థలం చూపించలేదు. దీంతో రైతులే కొనుగోలు కేంద్రంవద్ద ఉన్న రైతులు భూములను ధాన్యం పోసుకోవడానికి డబ్బులు ఇచ్చారు. ముగ్గురు, నలుగురు రైతులు కలిసి 3వేలకు రైతు స్థలం కొని అందులో పోసుకుని కాంటాలు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే రైతులపట్ల ఈ పాలకులకు ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. కాంటాలు పెట్టడానికి తక్కువలో తక్కువ 15నుంచి 20రోజులు కొందరు రైతులది నెలరోజులు కూడా పట్టింది. బయ్యారం, గార్ల రామచంద్రాపురం కట్టుగూడెం డోర్నకల్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మహబూబాబాద్ జిల్లాలోని రైస్‌మిల్లులకు ధాన్యం పంపగా డబ్బులు వచ్చాయి కాని ఎటువచ్చి సూర్యపేట జిల్లాకు 2022 డిసెంబరులో పంపిన ధాన్యానికి సంబందించిన డబ్బులు నేటికీ రైతుల ఖాతాలో జమకాలేదు. నెల15రోజులు దాటడంతో రైతుల్లో అందోళన వ్యక్తమవుంది ఇలాంటి సమయంలో జిల్లా మంత్రి ఎంపీ, ఎమ్మెల్యేలు అధికారులు రైతులకు భరోసా కల్పించాల్సి ఉండగా పట్టించుకున్నట్టుగా కన్పించడంలేదు. దాదాపుగా సూర్యపేట జిల్లాకు 39,890క్వింటాళ్లు పంపారు. ఇందులో బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం కొనుగోలు కేంద్రంనుండి 8లారీల ధాన్యంను డిసెంబరులోనే సూర్యపేట మిల్లులకు పంపినా నేటికి రైతుల ఖాతాలో డబ్బులు జమకాలేదు.



**డిసెంబరులోనే కాంటాలు పెట్టా**

**శెట్టి వీరన్న రైతు వెంట్రాంపురం**

తాను డిసెంబరులోను 44కింటాళ్ల 40కేజీలధాన్యం కాంటాపెట్టానని, వారంరోజుల్లోనే డబ్బులు తమ ఖాతాలో జమఅయ్యితయని చెప్పారని కాని నెల 15రోజులు అవుతున్నా డబ్బులు రాలేదని దీంతో అసలు డబ్బులు వస్తాయా..రావా అనే అందోళనలో ఉన్నానని అప్పులు తెచ్చివ్యవసాయం చేశానని అప్పులోల్లు మీకతింటున్నారని తెచ్చికాడ ఇస్తే మరల పుట్టుబడి ఉంటుంది ఈ డబ్బుల కోసమే ఎదురుచూపులని రైతు శెట్టి వీరన్న అవేదనతో చెప్పాడు.

**తామే స్థలం కొని ధాన్యం పోసుకున్నాము**

**మడూరి నాగేశ్వరరావు రైతు బయ్యారం**

కొనుగోలు కేంద్రంవద్ద తమ ధాన్యంను పోద్దామంట్టె స్థలం లేక పోవడంతో 5గురు రైతులం కలిసి రైతు భూమికి 3వేలు ఇచ్చిఅందులో ధాన్యం పోసుకొని కాంటాలు పెట్టామని తెలిపాడు. కొనుగోలు కేంద్రాల బాద్యత లేదాఅని ప్రశ్నించాడు.మా రైతుల తరుపున మాట్లాడే వారు కరువు కావడం వల్లనే తాము ధాన్యం పోసు కోవడానికి కూడా స్థలం కొనుగోలు చేసే దుస్థుతి ఏర్పడిందని రైతు నాగేశ్వరరావు అవేదనవ్యక్తం చేశాడు.

# లారీ-కారు ఢీకొని నలుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి..)

మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మొదట ఖమ్మంకు, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఐదుగురు ఫోటో గ్రాఫర్లు ఫోటో షూట్ కోసం కరులో భద్రాచలం సమీపంలోని మోతె ప్రదేశానికి వెళ్తుండగా, కోటిలింగాల సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. నర్సంపేట ద్వారకానగర్‌కు చెందిన ఓదెల కల్యాణ్ (28), హనుమకొండ కమలాపూర్‌కు చెందిన బైరి రాము (32), నర్సంపేటకు చెందిన కొమ్మేపల్లి శివకోటి (31),బాషబత్తిని అరవింద్ (21) మృతి చెందగా, నర్సంపేటకు చెందిన అబ్బునాపురం క్రాంతి (22) తీవ్ర గాయాలు కావడంతో ఆయనను మొదట ఖమ్మంకు, ఆ తర్వాత హైదరాబాద్‌కు తరలించారు. యాష్ లోడ్‌తో వెళ్తున్న లారీ, కారు ఒకదానికొకటి ఢీకొన్నాయి. కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, కారు ముందు సీట్లో కూర్చున్న ఇద్దరికి ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకున్నప్పటికీ ప్రాణాలు దక్కలేదు. విషయం తెలిసిన వెంటనే ఇల్లెందు సీఐ బానోత్ రాజు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటన స్థలంలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని స్థానికుల సహాయంతో ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అందులో ఒకరు ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందారు. మరొకరిని హైదరాబాద్ తరలించారు. మృతదేహాలు నుజ్జైన కారులో ఇరుక్కోవడంతో బయటకు తీయడం కోసం పోలీసులు చాలా సమయం సేపు శ్రమించాల్సి వచ్చింది. ముందు సీట్లో కూర్చున్న ఇద్దరిని కట్టర్ సహాయంతో కారు శిథిలాలల నుంచి తొలగించి బయటకు తీశారు. ముగ్గురు మృతి చెందడం, మరో ఇద్దరు అపస్మారక స్థితిలోకి చేరిపోవడంతో వారిని పోలీసులు గుర్తించలేక పోయారు. అనంతరం వారి వద్ద ఉన్న సెల్‌ఫోన్ ఆధారంగా గుర్తించి ఫోన్ నంబర్ల ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచాం ఇచ్చారు. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, కమలాపూర్, హనుమకొండ నుంచి హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రి ప్రాంగణం మొత్తం మృతుల కుటుంబ సభ్యుల రోధనలతో కన్నీటి పర్వతమైంది. వారి దీనగాథలను చూసిన ప్రజలు కన్నీరు పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని వారికుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన వారందరూ 35 ఏళ్ల వయసు లోపు వారే కావడం విశేషం. మృతుల్లో ఒకరికి రెండేళ్ల క్రితం వివాహం జరగగా, మరొకరికి మూడేళ్ల చిన్న పాప ఉంది. ఇల్లెందు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## అవినీతికి అడ్డాలుగా ప్రభుత్వ కార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇది కేవలం మచ్చుతునకే. ములుగు జిల్లాలో అవినీతి ఎరుగని ప్రభుత్వ కార్యాలయం ఉందా అంటే భూతద్ద ం పెట్టి వెతికినా కనిపించదనే చెప్పాలి. లంచాలు ఇవ్వనిదే ఫైళ్ళు కదలవు, లంచాలు తీసుకునే అధికారులు బాదితులను బాదించి, పీడించి, డిమాండ్‌గా లంచాలు వసూళ్ళు చేస్తున్నారు. ఇది జగమెరిగిన సత్యమే. చాలా మంది కాంట్రాక్టర్‌లు అధికారులకు లంచాలు ఇవ్వలేక వాళ్ళు పెట్టే బాదలు తట్టుకో లేక, ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. లంచాలు ఇవ్వకుంటే నుల్లో నాన్యత లేదని, సమయానికి పూర్తి కాలేదని, కొలతల్లో తేడా ఉందని అనేక కొర్రీలు పెట్టడం అధికారులకు పరిపాటే, ఈవిషయాలు సంబందిత బాదితులు తెలుసుకుని బెబేలెత్తి వారు అడిగినంత సమర్పించు కుంటున్నారు. ప్రభుత్వ అధికారులకు వచ్చే లక్షల్లో జీతాలు సరిపోక కూలి పనులు చేసుకుంటున్న, వడ్డీలకు అప్పులు తీసుకు వచ్చిన వారి వద్ద నుండి లంచాలు తీసుకుని దర్జాగా విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు అవినీతి అధికారులు. ఇంత ధారుణంగా తయారవుతున్నారు కొందరు అధికారులు. ములుగు జిల్లాలో ఏఒక్క ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి జరగడం లేదని ఒక్క అధికారి అయినా బహిరంగంగా చెప్పగలరా గ్రామ పంచాయితీలు, డిపీఓ, ఎంపీడిఓ, విధ్యుత్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఎఈలు, డిఈలు, జాతీయ ఉపాధిహామీ పథకం, వ్యవసాయశాఖ, చివరకు తపాలాశాఖలో ఇంకా ధారుణం ఈశాఖలో అవినీతి తాండవిస్తుంది వృద్దులు, వికలాంగులు, వితంతువులు వారి విధి సక్రమంగా లేక పోవడంతో ఎదో ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ డబ్బులతో కాలం వెల్లదీస్తున్నారు. చివరకు వారిని కూడా విడిచి పెట్టడం లేదు అవినీతి పరులు. వారి చిల్లర బుద్ధి చూపుతున్నారు. పెన్షన్‌లో వచ్చే చిల్లర లబ్ధి దారులకు ఇవ్వకుండా వారే నొక్కేస్తున్నారు. దేశంలో ఇదో కనిపించని పెద్ద అవినీతి, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్‌పై సంతకాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిందే అధికారులు అడ్డదారులకు అడ్డూ అదుపూలేకుండా పోయింది. కొందరు అధికారులు డబ్బులు ఇవ్వనిదే పని కాదని బహిరంగంగానే చెప్తున్నారు. చేసేది లే, ఎవరికైనా చెప్తే పనులు కావని లంచాలు ఇవ్వడానికి బాదితులు ముందుకు వస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వారి పద్దతి మార్చుకుని లంచాలు తీసుకోవడం మానుకుని నీతి నిజాయితీగా ఉధ్యోగాలు చేయాలని, నిరు పేదలు ఎవరైనా కార్యాలయాలకు వస్తే వారి వద్ద నుండి లంచాలు తీసుకోకుండా వారికి సహాయం చేయాలని, వారికి స్వచ్ఛధంగా పనులు చేయాలని ములుగు జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల ముందు మేము లంచాలు తీసుకోమని బోర్డులు పెట్టిన రోజే అవినీతి అంతమవుతుందని ప్రజలు తెలుపుతున్నారు.

# ఇంకా ఎందరున్నారు?

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో ఇంకా ఎంత మంది ఉన్నారో అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఐటిడిఏలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అధికారులు ఏసీబికి చిక్కడం ప్రశ్నార్ధకరంగా మారింది. అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు మంజూరు అయినప్పటికి పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లుల కోసం రాగా ఇదిగో అదిగో అంటూ నెలల తరబడి తిప్పిస్తున్నారు. అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వాలని బలవంత పెట్టడం చిలికి చిలికి గాలి వానలా మారింది. తాడ్వాయి మండలంలోని మేడారం మినీ జాతర సందర్భంగా గద్దెల పనులు చేసిన సదరు కాంట్రాక్టర్లు బిల్లుల కోసం వస్తే తిప్పించాడనే ఆరోపణలతో ఫిర్యాదును అందుకున్న ఏసీబీ అధికారులు కాపుకాసి ఇంజనీరింగ్ అధికారులను పట్టుకున్న విషయం విధితమే. శుక్రవారం రాత్రి అంతా ఐటిడిఏ ఆఫీసులోనే ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో ఏసీబీకి పట్టుబడిన అధికారులు విచారణలో ఎవరి పేర్లు వెల్లడిస్తారో అని ఆందోళన కలిగిస్తుంది. మరొక ఐదుగురు ఉన్నట్లుగా ఏసీబీ జాబితాలో పేర్లు ఉన్నట్లుగా రహస్యంగా ఉంచినట్లు తెలుస్తుంది అంటున్నారు. ఇదిలా ఉండగా ఐటిడిఏ పరిధిలో 6 మండలలోని గ్రామాలలో రోడ్ల నిర్మాణం, భవనాల పనులు, పైపు లైన్లు పనులు పూర్తి చేసినప్పటికి సంబంధిత కాంట్రాక్టర్లు బిల్లుల కోసం వెళ్లగా ఇదిగో అదిగో అంటూ తిప్పించడం బహిరంగంగా తెలుస్తుంది. కానీ పనులు చేసిన కాంట్రాక్టర్లు ముందుగానే పనులకు పెట్టుబడిగా తమకు తెలిసిన వారి దగ్గర అధిక మొత్తంలో వడ్డీలకు తీసుకువచ్చి పనులను చేయించడం జరిగింది. బిల్లులు రాకపోవడంతో అధికారులు మొరయించడం దీంతో కాంట్రాక్టర్లకు మొయ్యలేని భారంగా మారింది. ఈ విషయంపై పనులు చేసిన కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మాత్రం బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను తిప్పించుకుంటున్నారు. దీంతో అధికారుల వ్యవహార శైలిపై విసుగెత్తి పోయారు. ఇదీ ఇలా ఉండగా ఐటిడిఏలో అధికారులు అవినీతి బాగోతానికి పాల్పడినట్లుగా ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో కలకలం రేపింది. ఈ విషయం అంతా వ్యాప్తించి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపింది.



# పనికి తగిన సమాన వేతనం అందించాలి



**గార్ల, జనవరి21 ప్రభాతవార్త:** నిత్యవిధులతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలలో విధిగా విధులు నిర్వర్తిస్తు రెండవ ఏఎన్ఎంలుగా గత15సంవత్సరాలుగా విధులను బాధ్యతాయుతంగా సక్రమంగా నిర్వహించినా పనికి తగిన సమానవేతనం అందించడం లేదని ఇప్పటికైనా సమాన పనికి సమాన వేతనం అందించాలని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతు ప్రభుత్వాన్ని రెండవ ఏఎన్ఎంలు కోరారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానికంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సందర్శించడానికి వచ్చిన ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి నిర్వర్తిస్తున్న విధులను, ఇబ్బందులను వివరించి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు పనికి తగిన సమాన వేతనం అందించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోవిడ్‌లాంటి అపత్కాల సమయాలలో కుటుంబ సభ్యులను పక్కనపెట్టి ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రజలకు సేవలందించామని అందుకు ప్రభుత్వం ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఏఎన్ఎంలతో వెట్టిచాకిరి చేయించుకోకుండా ఇప్పటికైనా పనికి తగిన సమాన వేతనాన్ని ప్రభుత్వం అందించాలని, రెండవ ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేసి పనిభారం తగ్గించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు పార్వతి, జయ, సునిత, శాంతాబాయి, ఎం.సునిత, సడాలి, నిర్మల, ఇంద్రజ, దివ్యవాణి, కవిత, తదితరులున్నారు.

## ప్రేమ పేరుతో మోసం చేసిన యువకునిపై కేసు నమోదు

**మామునూర్ ఏసిపి ఎ.నరేష్ కమార్**

**వరంగల్ క్రైం ప్రభాతార్త జనవరి 21:** ప్రేమ పేరుతో బలవంతంగా తీసుకెళ్లి వివాహం చేసుకున్న యువకునిపై కేసు నమోదు చేసినట్లు మామునూర్ ఏసిపి ఎ.నరేష్ కమార్ తెలిపారు. శుక్రవారం స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ బాలాజీ నగర్ కు చెందిన శీలపాక బన్నీ తండ్రి బాబు 19 సంవత్సరాలు అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి బలవంతంగా వివాహం చేసుకున్నాడని బాదితురాలు పిర్యాదు మేరకు ఏనుమాముల ఇన్స్‌పెక్టర్ వి.చేరాలు ఆద్వర్యంలో విచారణ జరిపి నిందితుడిపై అత్యాచార యత్నం, కిడ్నాప్, ఫోక్స్ చట్టం, బాల్యవివాహం నిదోధక చట్టం కింద కేసులు నమోదు చేశామని తెలిపారు. అమ్మాయి తల్లి దండ్రులు వారి పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వారి నడవడికలపై ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. స్కూల్లల్లో కళాశాలల్లో యజమాన్యాలతో మాట్లాడుతూ ఆరాలు తీయాలని తమ పిల్లలకోసం సమయాన్ని కెటాచించి వారి హావా భావాలను గమనించాలని అప్పుడే పిల్లల ప్రవర్తన అర్దం అవుతుందని జరగరాని సంఘటన జరిగాకా భాదలు పడడం తప్పా చేసేది ఏం ఉండదని ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సై పోగుల శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## హాసిని అకాల మృతి గ్రామంలో తీరని లోటు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 21:** మండలంలోని సూరారం గ్రామానికి చెందిన శిలగాని హాసిని అకాల మృతి గ్రామంలో తీరని లోటు అని స్తానిక ప్రజలు గ్రాస్తులు అన్నారు. హాసిని ఎర్రగట్టు గుట్ట వద్ద ఓ ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది సంక్రాంతి పండగ సెలవుల్లో ఇంటికి వచ్చి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోవడం భాదాకరం అని అన్నారు. మార్కులు తక్కవ వచ్చిన కారణం చేత మనస్థాపానికి చెంది ఉరి వేసుకుని మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. అందరితో ఆత్మీయతతో ఉండే హాసిని మరణం స్థానికంగా అందరిని శోకతప్త సంద్రంలో ముంచి వెల్లి పోయిందని అవేధన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జె.పరమేశ్ తెలిపారు.

## దేవస్థానం నూతన డైరెక్టర్‌కు సన్మానం

**కొడకండ్ల, జనవరి21 ప్రభాతవార్త :** పాలకుర్తి దేవస్థానం కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన మండలకేంద్రంకు చెందిన కోటగిరి కుమార్‌గౌడ్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య మంగ్యనాయక్, పట్టణ ఉపసర్పంచ్, పట్టణ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి, స్థానిక ఉపసర్పంచ్ బోయిని రమేష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు కె.హరీష్, నాయకులు టి.శోభన్, బి.శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్ల మృతితో నర్సంపేటలో విషాదం

**పలువురు నాయకుల పరామర్శ**

**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాధంలో నర్సంపేటకు చెందిన ఫోటో గ్రాఫర్లు ఓదెల కళ్యాణ్, శివకోటిలు మృతిచెందడంతో నర్సంపేటలో తీవ్ర విశాదం నెలకొంది. వృత్తిరిత్య ఫోటో గ్రాఫర్లు అయినందును ఫ్రీ వెడ్డింగ్ షూటింగ్ కోసం తమ స్నేహితులతో కలిసి పోతుండగా ఇల్లందులో లారీ ఢీకొనడంతో కారులు ఉన్న ఐదు గురిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందా వీరిలో నర్సంపేట వాస్తవ్యులు ఇద్దరు అక్కడిక్కడే మృతిచెందడంతో విశాదం నెలకొంది. ఇదిలా ఉండగా ఫోటో గ్రాఫర్లకు సంతాపంగా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో అంబేద్కర్ సెంటర్ వద్ద నివాళ్లర్పించి, ప్రధాన రహ దారి గుండా బైక్ ర్యాలీ నిర్వహించి వరంగల్ రోడ్డు అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లర్పించారు.

**పలువురి పరామర్శ..**

ఫోటో గ్రాఫర్ల మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి హైదరాబాద్‌లో ఉన్న ప్పటికి మృతుల కుటుంబాలకు తమ ప్రగాడ సానుభూతిని తెలి పారు. అదేవిధంగా పిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ నియోజవకర్గ ఇంచార్జి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, వేముల సాంబయ్య, ములుకల వినోద సాంబయ్య, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి తదితరులు సంతాపం ప్రకటించారు. అదేవిధంగా జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న టిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు నాగెల్లి వెంకట నారాయణగౌడ్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజినికిషన్, కౌన్సి లర్లు దార్ల రమాదేవిలతో పాటు పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు బాల్నె సర్వేశం, అద్యక్షులు రుద్ర ఓంప్రకాష్‌లు సంతాపం తెలిపారు. బిజెపి పార్టీ నియోజకవర్గ నాయకు లు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డితో పాటు పట్టణ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటించారు.

## దళితులకు అసైన్డ్ భూములు ఇవ్వాలి



**దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త**

దళితులకు అసైన్డ్ భూములు ఇవ్వానలి ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఎంఆర్వో సంపత్‌కుమార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఎఆర్‌పిఎస్ టిఎస్ మండల అధ్యక్షుడు బాబు మాట్లాడుతూ దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, స్వామి, కుమారస్వామి, వీరస్వామి, వెంకట్, నర్సయ్య, సమ్మయ్య, ఆనందం, రాజేశ్వర్‌రావు, సారయ్య, పోశాలు, నాగరాజు, చేరాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుభద్రత నియమాలను తప్పక పాటించాలి

**జనగామ రూరల్, జనవరి21 ప్రభాతవార్త :** రోడ్డుభద్రతా నియమాలను ప్రతీ ఒక్కరు తప్పకుండా పాటించాలని జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి అన్నారు. రోడ్డుప్రమాదాలను అరికట్టాలనే ముఖ్య ఉద్దేశంతో జనగామ జిల్లాకేంద్రంలోని 35సెంటర్లలో జనగామ పోలీసులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డుభద్రత నియమాలను ప్రతీ ఒక్కరు తపనపకుండా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కావున ప్రతీ ఒక్క వాహనదారుడు తప్పకుండా హెల్మెట్‌ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, అధిక వేగంతో వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎస్ఐ జీనత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ మృతిపట్ల జనగామ ఫోటోగ్రాఫర్ల నివాళులు

**జనగామ కల్చరల్, జనవరి21 ప్రభాతవార్త :** శనివారం తెల్లవారుజామున ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫోటో గ్రాఫర్లు రాము, కళ్యాణ్ శివ, అరవింద్ భద్రాద్రి జిల్లా కోటిలి ంగాల మూలమర్పులో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన ఫోటోగ్రాఫర్ల పవిత్ర ఆత్మకుశాంతి చేకూరాలని జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తరుపున ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోలి చంద్రప్రకాష్, జిల్లా కోశాధికారి తాండ్ర ప్రవీణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లెంగల వెంకటేశ్వర్లు, జిల్లా ముఖ్య సలహాదారులు ఉడుగుల కృష్ణ, పట్టణ అధ్యక్షులు చింతకింది వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి దిలీప్, కోశాధికారి కర్రి రాజశేఖర్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు అనిల్‌కుమార్, బేతి శ్రావణ్‌కుమార్, చింతకింది శ్రీనివాస్, ఉమేష్, శ్రీను, నిఖిత వెంకట్, పురుషోత్తమచారి, స్టాలిన్, దండునరేష్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రూదంలో ముగ్గురు కమలాపూర్ వాసులు మృతి

**కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 21:**



కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు యువకులు శుక్రవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై మరణించడంతో గ్రామంలో వాశాద చాయలు కమ్ముకున్నాయి. గ్రామానిక చెందిన భైరి హరి, వృత్తి రీత్యా ఫోటోగ్రాఫర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మోతె గ్రామంలో వివాహ వేడుకలకు ఫోటోల తేసేందుకు తన స్నేహితులు భాష బెత్తిని అరవింద్, తో పాటు హన్మకొండ జిల్లాకు చెందిన రణథీర్, కళ్యాణ్, ఋషిలతో శక్రవారం మోతే గ్రామానిక బయలుదేరారు. ప్రమాదావాశాత్తు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సమీపంలో లారీ ఢీకొట్టి రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే ముగ్గురు మరణించారు. మరో ఇద్దరిని 108లో కమ్మం హస్పత్రికి తరలిస్తుండగా ఒకరు మృతి చెందగా చికిత్స పొందుతూ మరొకరు మృతి చెదినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




# దేశంలో మార్పు కోసం పుట్టిన పార్టీ బిఆర్ఎస్

**అబద్దాలు ప్రచారం చేస్తున్న బిజెపి**

**విభజన హామీలు ఒక్కటైనా నెరవేర్చారా..?**

**దేశం కేసీఆర్ వైపు చూస్తుంది**

**మాజీ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు**



*పరకాల, జనవరి 21, ప్రభాతవార్త*

దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పును తీసుకొచ్చేందుకు సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని మాజీ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు పేర్కొన్నారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని కోరారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తూ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. అదే స్ఫూర్తితో భారతదేశంలోనూ ఒక దిశ దశ తీసుకురావడానికి సీఎం కేసీఆర్ అడుగులు వేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని, దేశ ప్రజలందరికీ తెలంగాణ పథకాలు అమలు చేసి అన్ని రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పరచాలని కేసీఆర్ బీఆర్ఎస్ ను స్థాపించారన్నారు. 24 గంటల విద్యుత్, తాగునీరు, సాగునీరు, కళ్యాణలక్ష్మీ, దళితబంధు, రైతు బంధు, రైతు భీమా లాంటి ఎన్నో పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. 40 ఏళ్లలో జరగని అభివృద్ధి ఎనిమిది ఏళ్లలో పరకాల నియోజకవర్గంలో ధర్మారెడ్డి చేసి చూపారని అన్నారు. స్థానికంగా అడ్రస్ కోల్పోయిన నాయకులు మాట్లాడినా తీరును ఖండిస్తున్నట్లు చెప్పారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా రాష్ట్రానికి ఏమి తీసుకువచ్చాడో తెలపాలని ఆయన ప్రశ్నించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా గిరిజన యూనివర్సిటీల గురించి ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదని కిషన్‌రావును ప్రశ్నించారు. దేశాన్ని పాలించే సత్తా ఒక కేసీఆర్‌కే ఉన్నదని బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని అభివృద్ధి, సంక్షేమంపై, తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై మిషన్ భగీరథ పథకాలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. తాము దేశమంతా ఉచిత కరెంట్, దళితబంధు అమలు చేస్తామంటే జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. దేశమంతా సీఎం కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకుంటుంటున్నారని, కంటి వెలుగును తమ రాష్ట్రాల్లోనూ అమలు చేస్తామని ఖమ్మం సభలోనే పలువురు సీఎంలు ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. విభజన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా.. అసత్యాలు, అబద్దాలు ప్రచారం చేస్తూ కాలంగడుపుతున్న బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు మంజూరు చేయడం లేదని, పరిశ్రమలను ప్రైవేట్‌పరం చేయాలని ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. 2 కోట్ల ఉద్యోగాలిస్తామని ,అందరి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు జమ చేస్తామని ప్రజలను మోసం చేశారని అన్నారు. ముఖ్యమంత్రిపై, కేసీఆర్ కుటుంబంపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కిషన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వంపై, సీఎం కేసీఆర్‌పై చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మరన్నారు. కథళ్ళు లేని కబోదులు బీజేపీ నాయకులని నిజాలను గ్రహించి మాట్లాడాలని బీజేపీ నాయకులకు చురకలటించారు. ఐటీ సంస్థల్లో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పొరండ్ల సంతోష్, పాలకుర్తి గోపి, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, యువజన అధ్యక్షుడు మొటుగూరి శ్రీనివాస్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, నాయకులు మార్త రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్, చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి, పసుల రమేష్, కనిగరం నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిప్రపత్తులతో మాఘ అమావాస్య పూజలు

*పరకాల, జనవరి 21, ప్రభాతవార్త*



పరమపవిత్రమైన మాఘ అమావాస్య పూజలు శనివారం డివిజన్ వ్యాప్తంగా భక్తిప్రత్తులతో సాగాయి. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. జాతక రీత్యా గ్రహ దోషాలు ఉన్నవారు శివుడికి పంచామృతాభిషేకాలు, శనీశ్వరుడికి తైలాభిషేకాలు, ఆంజనేయ స్వామికి సింధూర సమర్పణ పూజలు నిర్వహించారు. మాఘమాసం చివరి రోజైన అమావాస్య రోజు నదీస్నానం ఆచరించడం అత్యంత శ్రేష్టమని పండితులు పేర్కొనడంతో భక్తులు పొరుగున ఉన్న కాళేశ్వరం గోదావరి నదీ స్నానం ఆచరించి పునీతులయ్యారు. పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రాలు, ఆంజనేయస్వామి, నవగ్రహ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.

## రాష్ట్రంలో కషాయం జెండా ఎగురవేయాలి

**ఈటల పర్యటన విజయవంతం చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి**

*పరకాల, జనవరి 21, ప్రభాతవార్త*



రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కషాయం జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి భిక్షపతి, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 23న పరకాల నియోజకవర్గంలో హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం ముందుకు వెళ్తున్నామని, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణ త్యాగాలు చేశారని అలాంటి వారి సేవలను బిజెపి ఎన్నటికీ మర్చిపోదని తెలిపారు. తెలంగాణలో 2023లో అధికారమే పరమావదిగా బీజేపీ లక్ష్యాలను నిర్దేశించుకుంటుందని, కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని వారు స్పష్టం చేశారు. ఈ నెల 23న ఉదయం 10 గంటలకు నడికూడ మండల కేంద్రం నుంచి ద్విచక్ర వాహనాల ర్యాలీగా బయలుదేరి రామకృష్ణాపురం, కంఠత్మకూర్, సర్వాపురం, కొకొండ, మల్లక్క పేట గ్రామాలలో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ పరకాల పట్టణంలో ఆవిష్కరణతో పాటు నూతన పార్టీ కార్యాలయం ప్రారంభించ నున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పట్టణ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఈటల రాజేందర్ సమక్షంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు చేరుతున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టి రాష్ట్ర అభివృద్ధి కాంక్షిస్తూ పరకాల నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈటల రాజేందర్ పర్యాటనను నియోజకవర్గంలోని కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, కాచం గురు ప్రసాద్, ఆర్‌పి జయంతిలాల్, ఎర్రం రామన్న, మేకల రాజీవరు, గోగుల రాజిరెడ్డి, పుట్ట రవీందర్, మార్త రాజభద్రయ్య, సిరంగి సతీష్, గాజుల నరింజన్, కుక్కల విజయ్, పురుషోత్తం, రంజిత్, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపా క్యాలెండర్ ఆవిష్కరణ

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త :*



గోపా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్నగౌడ్, గౌడ సంఘ నాయకులు పోతగాని కృష్ణారావు, గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్, ఖమ్మం జిల్లా గోపా అధ్యక్షులు గుడిద శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, బోలగాని శ్రీనివాస్‌గౌడ్, అనంత కోటేశ్వరరావు గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, కంటే చెన్నారావు గౌడ్, కప్పల మధు గౌడ్, రాంబాబు గౌడ్, మద్దెల లక్ష్మణ్‌గౌడ్, బంధం కొండలరావు గౌడ్, గుడిద కిషోర్ గౌడ్, తోడేటి సమ్మయ్య గౌడ్, చిలివేరు బాబు గౌడ్ పాల్గొన్నారు.







## కన్నతండ్రి రుణం తీర్చుకుంది

**- తలకొరివి పెట్టిన తనయ**

*జూలూరుపాడు, జనవరి 21 - ప్రభాతవార్త:*

అనారోగ్యంతో కన్నుమూసిన కన్నతండ్రికి తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించి కూతురు తన తండ్రి రుణం తీర్చుకున్న సంఘటన ఇది. మండల పరిధిలోని గుండెపుడి గ్రామానికి చెందిన సిరోజు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. ఆయనకు భార్య సరోజిని, కుతూళ్ళు రమాదేవి, రూప, బేబి, విజయ నలుగురు సంతానం. గత 30 ఏళ్లకు పైగా ఆయన గుండెపుడి పంచాయతీ గుమస్తాగా పనిచేస్తున్నాడు. గుండెపుడితో పాటు వెంగన్నపాలెం, జూలూరుపాడు, రామచంద్రాపురం పలు గ్రామాల పరిధిలో గుమస్తా వెంకటేశ్వర్లు అని ఆయనను జనం పిలుస్తుంటారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలతో కలిసిమెలిసి ఆయన జీవనం సాగించాడు. ఆయనకు భార్య, నలుగురు ఆడపిల్లలు సంతానం. ఇద్దరు ఆడపిల్లలకు వివాహం జరిపించాడు. ఆయనది నిరుపేద కుటుంబం. ఆర్థిక స్తోమత లేకపోయినా ఆడపిల్లలకు పట్టుదలతో విద్యాబుద్ధులు నేర్పించాడు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య, పిల్లలు బోరున విలపించారు. కన్న తండ్రి మృతదేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు మగపిల్లలు లేకపోవడంతో పెద్ద కూతురు రమాదేవి పుట్టెడు దు:ఖంతో తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించి కన్నతండ్రి రుణం తీర్చుకుంది. వెంకటేశ్వర్లు మృతదేహానికి పలువురు ప్రముఖులు, ప్రజలు సందర్శించి నివాళులర్పించారు.



# జనవరి 26న రైతు వాహనాల నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ: ఏఐకెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐకేఎంఎస్ జిల్లా బాధ్యుడు రాచర్ల బాలరాజు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. 21 జనవరి 2023న స్థానిక రైతుభవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా సమేవేశం రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐకెఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఏఐకెఎంఎస్ జిల్లా బాధ్యుడు రాచర్ల బాలరాజు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, ఏఐకెఎంఎస్ బాధ్యుడు వల్లందాస్ కుమార్‌లు మాట్లాడుతూ గత సంవత్సరం జనవరి 26వ శాంతియుతంగా ఢిల్లీలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంగా లాఠీ చార్జీ బాష్పవాయువు ప్రయోగించి రైతులను గురి చేశారు. రైతులు తమ కార్యచరణను అమలు చేసి రైతు వ్యతిరే నల్ల చట్టాలను రద్దు అయ్యేంత వరకు పోరాడన్నారు. ఇది రైతు విజయం కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన నేటికి నెరవేరలేదు. ముఖ్యంగా రైతులకు మద్దతు దర చట్టాన్ని చట్టబద్ధం చేయాలి అలాగే విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి రుణ



విమోచన చట్టాన్ని చేయాలి రుణదాత కార్డులు ఇవ్వాలని డిమాండ్లతో 26 వ తేదిన వరంగల్ జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ జరిగే వాహన ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రైతు నాయకులు, ఓదెల రాజన్న, ఐలయ్య, సుంచ జగదీశ్వర్, బోళ్ల ఎల్లయ్య, ఏం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం

**సిపిఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి**



ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ: ప్రపంచ విప్లవకారుడు మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు లెనిన్ స్ఫూర్తితో ప్రజ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని మనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ, రాంగనగర్, సిపిఎస్ జిల్లా కార్యాలయంలో లెనిన్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు కే.వెంకటయ్య పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం చక్రపాణి మాట్లాడుతూ సోషలిస్టు రాజ్యాన్ని వెనుకబడిన దేశాలలో, ఒకే ఒక దేశంలో కూడా విప్లవాన్ని జయప్రదం చేయవచ్చుని రుజువు చేసిన మహనీయుడు లెనిన్, భౌతిక పరిస్థితులను బట్టి ఎత్తుగడలు రూపొందించి రష్యాలో విప్లవాన్ని జయప్రదం చేశాడు. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ స్థాపించి సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అన్ని దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలను ప్రారంభించేందుకు చేయూత నివ్వడంతో పాటు వలస దేశాల విముక్తికి సహకరించారు. చైనా. వియత్నం, కొరియా, క్యూబాలాంటి దేశాల్లో కమ్యూనిస్టు జాతీయ విముక్తి ఉద్యమాలకు నాయకత్వం వహించి ఆదేశాలలో సోషలిస్టు విప్లవానిని విధానం నిర్మూలన భూస్వాములకు చెల్లించాల్సిన శిస్తులు నజరాణాలు వ్యతిరేకించి పోరాడి ప్రపంచంలోనే మొట్టమొదటి కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించి భారత దేశం లాంటి వెనుకపడిన దేశాలకు అనేక సహాయ సహకారాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, మంద సంపత్ నాయక్, రాజేందర్, జగన్, రమా, సుదర్శన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పలకలు, బూట్లు పంపిణీ

పాలకుర్తి, జనవరి21 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మండలంలోని పెద్దతండ(కె)లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం గ్రామానికిచెందిన యువకులు 50మంది విద్యార్థులకు బూట్లు, పలకలను అందచేశారు. గ్రామానికిచెందిన లావుడ్య శ్రీను, లావుడ్య అనిల్, లావుడ్య విజయ్, గుగులోతు నరహరి కలిసి రూ.13వేల విలువగల బూట్లు, పలకలు, పండ్లు పంపిణీ



చేశారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ లావుడ్య శాంతమ్మ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలలో చదివే విద్యార్థులకు తమవంతు సహాయంగా గ్రామ యువకులు బూట్లు, పలకలు అందచేయడం అభినందనీయమని అన్నారు. గ్రామాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు దాతలు మరింత ముందుకు రావాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జగన్‌సింగ్, ఉపాధ్యాయ బృందం పోతుగంటి నర్సయ్య, శేషగిరిరావు, రాణి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసహాయం అందచేత



దేవరుప్పుల, జనవరి21 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన చింత సాగర్ మండలకేంద్రంలో డ్రైవింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తుండగా అతని తండ్రి చింత రామయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబం ఆర్థికం ఇబ్బందులకు గురవుతుండడంతో సాగర్ మిత్రులు తమ స్తోమతకు తగ్గట్టు విరాళాలుసేకరించి రూ.14,500 ఆర్థికసాయంను అందచేశారు. ఆర్థికసాయం అందించిన వారిలో పల్లం వెంకటేష్, బత్తిని నాగరాజు, బొందుగుల క్రాంతి, రెడ్డిరాజుల హరీష్, జోగువంశీ, అల్లెజయంత్, ధరావత్ సతీష్, ధరావత్ విజయ్, నాగిళ్ల సతీష్, చింత శివసాగర్, షేక్‌జాంగీర్, షేక్ షబ్బీర్, జోగు ప్రవీణ్, గొడిశాల కార్తిక్, షేక్‌జానీ ఉన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింత యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయధర్మకర్తగా కుమార్



కొడకండ్ల, జనవరి21 ప్రభాతవార్త : మండలకేంద్రంకు చెందిన కోటగిరి కుమార్‌ను పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తగా నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీచేశారు. దేవస్థానంలో మండలి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మాటాడుతూ శ్రీసోమేశ్వర ఆలయ ధర్మకర్తగా రెండవసారి తనపై నమ్మకంతో నియామకం చేసినందుకు పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# హన్మకొండ వార్త

## గోకుల్‌నగర్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి



ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ: గోకుల్‌నగర్‌లోని ప్రభుత్వ స్థలంలో పార్కు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్‌యాదవ్ డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ 27వ డివిజన్‌లోని గోకుల్ నగర్ సర్వే నెంబర్ 184లోని 15 గుంటల ప్రభుత్వ స్థలంలో పార్కు స్థలాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోకుల్‌నగర్‌లోని ప్రభుత్వ భూమిని కాకతీయ సహకార శిక్షణ కళాశాల(కేసీటీసీ)కు జిల్లా కలెక్టర్ కేటాయించడాన్ని వ్యతిరేకించారు. స్థలాన్ని పార్కుతో పాటు ఓపెన్ జిమ్ కేటాయించాలని గతంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, 57వ డివిజన్ కార్పొరేట్ వల్ల స్వరూపారాణికి వినతిపత్రాలు సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఆందోళనలో కాంగ్రెస్ పార్టీ మహిళా నేతల కొమురం, ధనలక్ష్మి, గుమ్మడ ప్రశాలి, కర్నాటి పార్వతమ్మ, మాడిశెట్టి అరుణమ్మ, సిలువురు సరితతో పాటు కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు రద్దు అన్యాయం



ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ: హౌసింగ్ బోర్డుని గృహ నిర్మాన మంత్రిత్వ శాఖ రద్దు చేసి రోడ్లు భవనాల శాఖలో విలీనం చేయటం వలన పేద ప్రజల సొంత ఇంటి కలపై ప్రభుత్వం నీళ్లు చల్లినట్లైనని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు అభిప్రాయపడ్డారు. సుబేదారిలో దారబోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకం జవాబుదారితనం లేకపోవడం వలన నత్తనకడన ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం పథకమైన ప్రధానమంత్రి ఆవాస్ యోజన రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని సమన్వయం చేయటానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకుండా రోడ్లు భవనాల శాఖలో విలీనం చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజావేదిక నాయకులు చిన్నాల యశ్వంత్‌యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పటిష్టతలో కమిటీల పాత్ర కీలకం

నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మరింత ప్రతిష్టవంతంగా అభివృద్ధి పర్చటంలో కమిటీల పాత్ర కీలకమైందని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఉద్భోదించారు. పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం పట్టణ కమిటీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, సీనియర్ నాయకులు గంధం నరేందర్‌ల ఆధ్వర్యంలో శనివారం నర్సంపేట పట్టణంలోని 6,7,9,11 డివిజన్‌ల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాజీ ఎంపీపీ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఒర్సు తిరుపతిలు మాట్లాడుతూ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని ప్రజల నుంచి దూరం చేయడం ఎవరి తరము కాదన్నారు. బీఆర్ఎస్, బీజేపి పాలనలో ఏఒక్క వర్గం ప్రజలు కూడా సుఖంగా లేరని శాశ్వత అభివృద్ధికి దోహదపడే పథకాలు కాకుండా ప్రచార ఆర్భట పథకాలను అమలు పరుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. దీనిని ప్రజలు గమనిస్తూ కాంగ్రెస్ పార్టీ వల్లనే మళ్ళీ మంచి జరుగుందనే ఆలోచనలో వారు ఉన్నారు. కమిటీలలో ఎన్నుకోబడ్డ వారి పని తీరుపైనే పార్టీ పటిష్టత ఆధారపడి ఉందన్నారు. దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ



చింతల సాంబరెడ్డి, మాజీ వార్డు మెంబర్ ములుకల సాంబయ్య, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ మేర్గ సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు పోతరుబోయిన చంద్రమౌళి, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఒర్సు సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు మోటం రవికుమార్, గొర్రె నవీన్, మోతె నరేందర్ రెడ్డి, బానాల శ్రీనివాస్, క్రాంతి, రమేష్, సదానందం, మధు, తదితరులు పాల్గొన్నారు.

**6వ డివిజన్ కమిటీ**

గౌరవ అధ్యక్షులు మోతె చిన్న సంపత్‌రెడ్డి, అధ్యక్షులు మనుగొండ రాజేష్, ఉపాధ్యక్షులు కట్టంగూరి మనోహర్, ప్రధాన కార్యదర్శి ఓరంగంటి నాగరాజు, సహాయ కార్యదర్శి కొయ్యడి రాజ్‌కుమార్, కోశాధికారి గట్ల రజిని, సభ్యులు కాసు రాఘవులు, కర్ర రాజు, ఆకుతోట రాఘవులు, యూత్ అధ్యక్షులు ఓరగంటి సందీప్, కిసాన్ సెల్ అధ్యక్షులు గున్నం సురేందర్, ముఖ్య సలహాదారులు గంధం నరేందర్, మోతె నరేందర్ రెడ్డి, గట్ల రఘుపతిలను ఎన్నుకున్నారు.

**7వ డివిజన్ కమిటీ**

అధ్యక్షులు చిగురు కమలాకర్, ఉపాధ్యక్షులు గాదుదల అశోక్, కాలె రవి, ప్రధాన కార్యదర్శి బండారి ఎల్లయ్య, సహాయ కార్యదర్శి సల్లా మనోహర్, కోశాధికారి దేవులపెల్లి అశోక్, సభ్యులు కూనమల్ల కొమ్మలు, చీర మహేష్, చీర రవి, యూత్ అధ్యక్షులు ఎల్లబోయిన అశోక్, కిసాన్ సెల్ అధ్యక్షులు చీర కుమారస్వామి, ముఖ్య సలహాదారులు గంధం నరేందర్, పోతరాబోయిన చంద్రమౌళి, అదుప కృష్ణ, పెండెం భిక్షపతిలను ఎన్నుకున్నారు.

**9వ డివిజన్ కమిటీ**

అధ్యక్షులుగా పిన్నింటి కిరణ్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొంతం సదానందం, బళ్ళ కుమార్, ప్రధాన కార్యదర్శి మత్తోజు రవిరాజ్ చారి, భైరబోయిన శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుండు రాజు, చెన్నారపు మహేందర్, కోశాధికారి నూనె గోపి, సభ్యులు తోగరు కిరణ్, గుగ్గిళ్ళ శ్రావణ్, కార్తీక్, మన్న రాజేందర్, వాకిట రమేష్, రాజు, యాకన్న, శాదుల్ల, ముఖ్య సలహాదారులు భైరబోయిన వెంకటయ్య, నూనె నర్సయ్య, కిసరి నరేందర్‌లను ఎన్నుకున్నారు.

**11వ డివిజన్ కమిటీ**

అధ్యక్షులుగా వడ్డే కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా వనపర్తి రాజేష్, ప్రధాన కార్యదర్శి జూలపెల్లి రాజేశ్వర్ రావు, సహాయ కార్యదర్శి నిరటి రంజిత్, కోశాధికారి వద్దె సదానందం, అనిశెట్టి జీవన్ కుమార్, యూత్ అధ్యక్షులు ఇజ్జగిరి దిలీప్ కుమార్, ఉపాధ్యక్షులు గుండ్రాతి కర్ణాకర్, ప్రధాన కార్యదర్శి నీరటి శివ, ముఖ్య సలహాదారులు పేరం బాబు రావు, భూపతి లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నారు.

# ఈశ్రమ్ కార్డుతో అసంఘటిత కార్మికులకు ప్రత్యేక గుర్తింపు

నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త

అసంఘటిత రంగ కార్మికులకు అందరికి ఈశ్రమ్ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అందుకోసం రాష్ట్రంలో ఉన్న కార్మికులందరు అసంఘటిత కార్మికులుగా ఈ కార్డును తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అసంఘటిత రంగ కార్మికుల వెల్ఫేర్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని పద్మశాలీ గార్డెన్‌లో శనివారం అసంఘటిత కార్మికులందరికి ఈశ్రామ్ కార్డుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రోజు రోజుకు అసంఘటిత రంగ కార్మికులపై పెరిగిపోతున్నారని వారందరికి ప్రత్యేక గుర్తింపు ఉండాలని ఉద్దేశంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంబంధంతో దేశవ్యాప్తంగా ఈశ్రామ్ కార్డు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్డు ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు రెండులక్షల ప్రమాద బీమా, ఇతర సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ సునిత మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు ఏదైతే సంక్షేమ పథకాలు ఉన్నాయో అంతకంటే ఎక్కువగా ఇశ్రామ్ ద్వారా సంక్షేమ పథకాలు భవిష్యత్‌లో ఉండబోతున్నాయని అందుకోసం ముందుగా కార్మికులందరు ఈ కార్డులను తీసుకుకోవాలని అన్ని గ్రామాలలో అసంఘటిత రంగ కార్మికులకు చైతన్యం చేసి కార్డులను ఇప్పించేందుకు అధికారులు ఆదిశ ప్రణాళికలు చేయాలని సూచించారు. కార్మికులకు అందుబాటులో ఉండటం కోసం సీఎస్‌ఇ సెంటర్ల ద్వారా ఈశ్రామ్‌కార్డులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్ సామేల్‌జాన్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్




లేబర్ ప్రసాద్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు మహ్మద్ మైమూద్దిన్ అలీ, రాజకుమారి, నాక్ కోఆర్డినేటర్ రమేష్, కార్మిక సంఘం నాయకులు, పాలడుగుల రమేష్, గోనె యువరాజు, కల్లూరి లక్ష్మీనారాయణ, అనంతగిరి రవి, గోవర్ధనచారి, కుమారస్వామి, రవి, కొమ్మాలు, చంద్రమౌళి, సిఎస్‌సి సెంటర్ కోఆర్డినేటర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తే రవాణా ఖర్చులు



దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికంగా అవుతాయని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య ఎపిడి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో శనివారం అక్షయ ఎఫ్‌పిఓ ద్వారా తేజా ఎండు మిర్చి కొనుగోలుపై రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసే ముందు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తీసుకొని సాగు చేయాలన్నారు. రైతులు మిర్చి విత్తనాలు విత్తే ముందు మేలైన విత్తనాలు విత్తితే మంచి దిగుబడులు వస్తాయన్నారు. మిర్చి సాగు చేయాలంటే భూమి సారవంతంగా ఉండాలన్నారు. గ్రామాల్లో మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు దూర ప్రాంతాల్లో మిర్చి పంటలు విక్రయిస్తే తూకంలో మోసాలు, దూర ప్రాంతాలకు వెళ్లి మిర్చి విక్రయిస్తే సరైన ధరలు ఉండవన్నారు. ప్రతి రైతు మిర్చి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రేవూరి సురందర్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, ఉద్యానవన శాఖాధికారి జ్యోతి, ఊహో దయా కర్, బిపిఎం సరిత, ఏపిఎం గీతారాణి, సమైఖ్య అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి రజిత, సీసీలు శ్రీలత, పద్మ, బాబు, సీఏలు కవిత, రమాదేవి, రైతులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## సీసీ రోడ్డును ప్రారంభించిన జెడ్పీటీసీ



నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త

నూతన సీసీ రోడ్డును జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. శనివారం ముగ్ధుంపురం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి నూతన సీసీ రోడ్‌ను ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోమాండ్ల జయమ్మ గోపాల్ రెడ్డి, ఎంపీపీ మోతె కళావతి పద్మనాభరెడ్డి, సర్పంచ్ పెండ్యాల జ్యోతి ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షులు నామా సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఇస్లావత్ రాజన్న, వార్డు సభ్యులు పెండ్యాల సదానందం, పంచాయతీ కార్యదర్శి షేక్ రహీంపాషా మరియు ఇతర తెరాస గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఎస్టీఐగా పదోన్నతి పొందిన నర్సంపేట పట్టణవాసి



నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణానికి చెందిన పెద్ది రవీందర్ ఆర్టీసీలో ఎస్టీఐగా పదోన్నతి పొందారు. ఇటీవల వరంగల్ రీజియన్ కార్యాలయం నుండి వెలుబడిన పదోన్నతి లీస్ట్‌లో పెద్ది రవీందర్‌కు పదోన్నతి కల్పిస్తూ భూపాలపల్లి డిపో ఎస్టీఐ మరియు ట్రాఫిక్ సూపరింటెండెంట్‌గా అధికారులు నియమించారు. 1985 బ్యాచ్‌కు చెందిన పెద్ది రవీందర్ నర్సంపేట డిపోలో 2003 సం. వరకు 17 సంవత్సరాలు డ్రైవర్‌గా పని చేసి పరకాల డిపోకి ఏడీసీగా వెళ్ళారు. అక్కడ కొన్ని రోజులు పని చేసి తిరిగి నర్సంపేట డిపోలో ఆయిల్ డీసీగా ఉండగా 2017 సంవత్సరంలో పదోన్నతితో వరంగల్ ఉమ్మడి జిల్లాకు స్కాడ్ ఇంచార్జీగా వెళ్ళారు. ప్రస్తుతం భూపాలపల్లి డిపోలో ట్రాఫిక్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు.

## ఉప్పరపల్లి పాఠశాలలో క్రీడా పోటీలు ప్రారంభం

### పూర్వ విద్యార్థుల బహుమతుల అందజేత



చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇదే పాఠశాలలో 1997- 98 పదో తరగతి పూర్వ విద్యార్థులు గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని క్రీడల పోటీల నిర్వాహణకు ముందుకు వచ్చారు. కబడ్డీ, కోకో అథ్లెటిక్స్ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు రూ.10వేల విలువైన 250 బహుమతులు అందించేందుకు ముందుకు వచ్చారు. క్రీడా పోటీలను గ్రామ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఎంపిటిసి విజేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ పోటీల వల్ల విద్యార్థుల్లో ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. అలాంటి వారిని ఎల్లప్పుడు ప్రోత్స హించాలన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్, ఎస్ఎంసి చైర్మన్ కాసాని రవి, ఉపాధ్యాయులు ఉమారాణి, రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, బాలాజిరావు, మాధవి, మమత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సీపీని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా అధికారులు

**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త**

వరంగల్ నూతన పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎవి రంగనాథ్‌ని ములుగు జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న గౌస్ ఆలం, ములుగు ఏఎస్పీ రాంనాథ్ కేకన్ హన్మకొండలోని కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎవి రంగనాథ్ ఏఎస్పీ రాంనాథ్ కేకన్‌ను అభినందించారు.



# అధునాతన పరికరాలతో కార్పోరేట్ వైద్యం

## -ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్



**గార్ల, జనవరి21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 30పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలోనే అపరేషన్ థియేటర్‌లో కావల్సిన పూర్తిస్థాయి పరికరాలు, అధునాతన వైద్యపరికరాలు, వైద్యసిబ్బందిని ఏర్పాటు చేసి రానున్న రోజులలో మండల ప్రజలకు కార్పోరేట్ స్థాయి మెరుగైన ఉచితవైద్యం అందించనున్నట్లు ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ అన్నారు. శనివారం నూతనంగా నిర్మించిన 30పడకల ఆసుపత్రిని, నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ఆమే సందర్శించి పని తీరును పరిశీలించి రోగులకు కండ్ల అద్దాలను అందించారు. తొలుత వైద్యులు, వైద్యసిబ్బంది ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్‌ను వైద్యులు వైద్యసిబ్బంది తో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమే మాట్లాడుతు మెరుగైన వైద్యం అందించాలని పలుమార్లు జిల్లా కలెక్టర్‌ను, సంబందిత వైద్యాధికారులను కోరడం జరిగిందని, ఈనేపద్యంలో చెస్ట్, డెంటల్, పిడియాట్రిక్, యూరాలజీ, జనలర్ సర్జన్, ఆర్థోపెడిక్, తదితర ప్రత్యేక విభాగాలలో వైద్యులను ఏర్పాటు చేసి వైద్యం అందించనున్నట్లు తెలిపారని, అందుకు సంబందిత జిల్లా అధికారులకు మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కోటా కింద30లక్షల రూపాయల నిధులతో ఆపరేషన్ థియేటర్‌లో పరికరాల ఏర్పాటు, సిడిపి నిధులను ఆసుపత్రికి కెటాయింయించినట్లు ఆమే తెలిపారు. జిల్లాకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పూర్తి అధునాతన పరికాల ఏర్పాటుతో పాటు ప్రత్యేక విభాగాల వైద్యులు, సిబ్బంది ఏర్పాటు చేసి తనంతరం మంత్రులు, ఎంపి, జిల్లా కలెక్టర్,లతో కలిసి ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించి మెరుగైన వైద్యసేవలతో ప్రజలకు అందించనున్నట్లు అన్నారు. ఆసుపత్రిలోనే పోస్ట్ మార్టంగదిని ఏర్పాటు చేయాలని మండల ప్రజల కోరగా జిల్లా సూపరిండెంట్ వెంకట రాములుకు సూచించారు. మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల సర్పంచుల సంఘం అద్యక్షులు, పోచారం సర్పంచ్ భూక్య మోతిలాల్, బాలాజీతండా సర్పంచ్ రత్నావత్ శంకర్, శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ ఖదీర్‌బాబా, ఆత్మ కమిటి సభ్యులు మందనపు భాస్కర్, తోట కొండల్‌రావు, ఆసుపత్రి సూపరిండెంట్ టి.రాజేష్, వైద్యులు రాజ్‌కుమార్ జాదవ్, జ్యోతి, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రధానకార్యదర్శి, రైతుబంధు సమితిఅద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, గ్రామకోఆప్షన్ సభ్యులు లింగాల ఉమేష్, నాయకులు మీగడ.శ్రీనివాస్, నూనావత్ నర్సింహనాయక్, గాజుల గణేష్, ఇస్లావత్ రావూజీ, వేటవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, సిరిమర్తి చంద్రశేఖర్, పర్చూరి వెంకటేశ్వర్లు, గద్దపాటి నర్సింహరావు, రెడ్డిమల్ల ఉమేష్, వీరన్న, కిరణ్, సోషల్‌మీడియా ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, అలవాల

# భవన నిర్మాణ కార్మికుల కూలీరేట్లు పెంపు



**గార్ల, జనవరి21 ప్రభాతవార్త:** సిఐటియు ఆద్వర్యంలో భవననిర్మాణ కూలీలు గత నాలుగురోజుల పాటు పనులకు బంధుపెట్టి కూలీరేట్లు పెంచాలని నిరసనతో సమ్మె చేయగా కూలీరేట్లు పెంపుకు ఒప్పందం కుదిరింది. శనివారం స్థానిక వర్తక సంఘభవనంలో సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్, నాయకులు, మేస్త్రీలు, కూలీలతో చర్చలు జరిపి ధరలపెంపు జరిగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు సుతారిమేస్త్రీకి రోజు వారిగా 750రూ.లు, కూలీలకు 550రూ.లు పెంచినట్లు ఈఒప్పందం యేడాదిపాటు పనిచేస్తుందని అందుకు భవననిర్మాణ యజమానుల సహకరించాలని కోరారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి కెటాంచిన నిధులు దారిమల్లించకుండా కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ద్వీచక్రవాహనాలను అందించాలని, పెండింగ్‌లో ఉన్న కార్మాక సంక్షేమ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సూతారిమేస్త్రీలు జడశ్రీను, మౌలానా, కత్తియాదగిరి, వీరయ్య, కంఠంవెంకన్న, మాదవరావు, గోవిందు, ఎల్లయ్య, తాళ్ళూరి రవీందర్, నరసింహరావు, బేతిసత్యం, లాలు, వెంకన్న, లల్లు, బిక్కాన్, రాజేష్, నాగరాజు, కూలీలు, తదితరులున్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలాలు

## మేడారం కాంట్రాక్టు పనుల బిల్లులు చెల్లించడానికి లంచం డిమాండ్

## లంఛం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికి ఐటీడీప ఏఇ,డీఇలు

**ఏటూర్‌నాగారం,జనవరి 20, ప్రభాతవార్త:** స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలంకలం సృష్టించాయి. ఐటీడీఏ ఏఇ, డీఈలు రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం ... ములుగుకు చెందిన సంజీవ అనే వ్యక్తి 2022, ఫిబ్రవరి నెలలో జరిగిన సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా ఫేయింటింగ్ కాంట్రాక్ట్‌కు సంబంధించిన రూ. 16 లక్షల పనిని పూర్తి చేసి బిల్లులు రాకపోవడంతో ఏఈ, డీఈలను సంప్రదించినట్లు తెలిపారు. ఇట్టి బిల్లు డిసెంబర్ 2022 లోనే చెక్కు పాస్ అయిందని, కానీ ఇట్టి రూ. 16 లక్షల చెక్కును ఇవ్వడానికి ఏఈ, డీఇలు రూ. 90 లంచం డిమాండ్ చేయగా, సదరు వ్యక్తి ఈ నెల 10న ఏసీబీకి ఫిర్యాదు చేయగా శుక్రవారం సాయంత్రం ఏఇ హబిద్ ఖాన్, డీఇ నవీన్ కుమార్‌లు రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాడెండ్‌గా పట్టుకున్నట్లు విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

# ములుగు వార్త

## ఓటు హక్కు వజ్రాయుధం

### - ఎంఈఓ శ్రీనివాసులు



**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని ములుగు ఎంఈఓ సామల శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించగా ఓటు హక్కు సర్వోత్కృష్ణమైనది నేను తప్పకుండా ఓటుహక్కు వినియోగించుకుంటాను అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు ద్వారా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ విజయమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాశీందేవిపేట హెచ్ఎం సూర్యనారాయణ, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ ఎం కమలాదేవి, సీఆర్పీ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎదురుపిల్ల పండగ ఆహ్వాన పత్రికల విడుదల



**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త**

ఆదివాసీ నాయక్ పోడు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో గట్టమ్మ ఎదురుపిల్ల పండగ పత్రికలను ములుగు ఆర్డీఓ రమాదేవి, ఎమ్మార్వో సత్యనారాయణ చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం ములుగు సర్పంచ్ బండారి నిర్మల హరినాథం, ములుగు సీఐ రంజిత్ కుమార్, ఎస్సై ఓంకార్ యాదవ్ లకు ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ఆలయ ప్రధాన పూజారి కొత్త సదయ్య, రమేష్, చిర్ర మహేష్, మహేందర్, కొత్త రవి, ఆకుల కుమార్, అరుణ్, మురళి, రాజేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

### -రాజేశ్వర్ దంపతులను సన్మానించిన కమిటీ సభ్యులు

**కాటారం, జనవరి 21, ప్రభాతవార్త**



కాటారం మండల కేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి దాతల నుండి స్వచ్ఛంధంగా విరాళాల వెల్లువ కొనసాగుతున్నట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈసందర్భంగా గారెపల్లి గ్రామానికి చెందిన రేపాల అన్నపూర్ణ-రాజేశ్వర్ దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి గాను తమ వంతుగా రూ.5,116లను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులను రాజేశ్వర్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కమిటీ బాధ్యులు కొట్టె శ్రీహరి, కొట్టె జనార్ధన్, జక్కు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యం కోసమే ఆర్టీసీ సేవలు

## భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి



**కాటారం, జనవరి 21, ప్రభాతవార్త**
ప్రజల సౌకర్యం కోసమే ఆర్టీసీ సేవలు ఉన్నాయని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి అన్నారు. శనివారం కాటారం మండలంలోని ప్రతాపగిరి సర్పంచ్ గుంటి లక్ష్మి ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి మాట్లాడుతూ..ఆర్టీసీ ప్రజా రవాణాలో 90సంవత్సరాల నుండి సేవలందిస్తుందని తెలిపారు. భూపాలపల్లి, కాటారం, మద్రిపల్లి రూట్‌లో నడిచే బస్‌కు కిలోమీటర్‌కు రూ.50 ఖర్చు వస్తుందన్నారు. ఆర్టీసీకి కిలో మీటర్‌కు రూ.30 ఆదాయం మాత్రమే వస్తుందని అయినను కూడా విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం బస్సు నడుస్తుందన్నారు. ప్రజలు ప్రయివేటు వాహనాలు ఎక్కకుండా ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం చేయాలని అన్నారు. అదేవిధంగా దివ్యాంగులు, విద్యార్థులకు అందించే బస్సు పాస్‌ల గురించి వివరించారు. ఎలాంటి అడ్వాన్స్ లేకుండా అతి తక్కువ ధరకు వివాహ శుభకార్యాల కోసం బస్సులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు మాట్లాడుతూ...ఆర్టీసీ నష్టంలో ఉన్నను కూడా ఈప్రాంత విద్యార్థుల సౌలభ్యం కోసం గంగారం మోడల్ పాఠశాలకు బస్సు నడుస్తుందని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి ఆర్టీసీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈకార్యక్రమంలో టిఎస్‌ఆర్టీసీ భూపాలపల్లి టిఐ2 సదయ్య, డిపో సిఆర్‌సి వేల్పుల చంద్రమౌళి, సర్పంచ్ గుంటి లక్ష్మి, ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, గ్రామస్థులు జక్కుల లింగయ్య, కొండ రాములు, బీసుల రమ, పిట్టల మధునమ్మ, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ద్వారా ఎరువుల లైసెన్సింగ్ విధానంపై అవగాహన

## జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్




**కురవి, జనవరి 21, ప్రభాతవార్త:**
కురవి రైతువేదికలో ఆన్‌లైన్ ద్వారా ఎరువుల లైసెన్సింగ్ విధానంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రిటైల్, హోల్‌సేల్ ఎరువుల వ్యాపారులు ఆన్‌లైన్ లైసెన్సింగ్ విధానం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ప్రతి డీలర్‌కు యూజర్ ఐడి, పాస్‌వర్డు ఇవ్వబడుతుందని, ఇకనుండి ప్రతి వ్యాపారి ఎరువుల వ్యాపారానికి సంబంధించిన గోడౌన్ నంబర్ యూజర్ ఐడి ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ఎరువులకు సంబంధించిన క్రయ విక్రయాలు పూర్తి పారదర్శకంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు లక్ష్మినారాయణ, శోభన్ బాబు, రాజనరేందర్, మండల వ్యవసాయాధికారులు తిరుపతి రెడ్డి, రామారావు, రవీందర్ రెడ్డి, కుమార్ యాదవ్, మంజుఖాన్, రాకేష్, ఉదయ్, రాంజీ, వీరాసింగ్, ఏవో స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

## జడ్పి ఫ్లోర్‌లీడర్ స్వప్న

**చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవర్తా**
అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారులు మర్యానాయక్‌తండాలో ఇటీవలే లావుడ్య దేవ్‌సింగ్ పూరిల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్‌లోత పూర్తిగా కాలిపోయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జడ్పిఫ్లోర్‌లీడర్ శనివారం తండాకు చేరుకొని కాలిన ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబం ఫ్లోర్‌లీడర్ ఎదుట కన్నీరు మున్నూరుగా విపలించారు. కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా రూపాయలు పదివేలు అందించారు. అలాగే రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్ ఒక క్వింటా బియ్యాన్ని అందివ్వగా టిఆర్ఎస్ మండల యువ నాయకుడు దాత కంది కృష్ణచైతన్య తాత్కాళిక ఇంటి నిర్మాణం కొరకు రెండు ట్రాక్టర్ల ఇటుక వారికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రమాదంలో ఇండ్లు పూర్తిగా కాలిపోవడం విచాకరమన్నారు. ఎలాంటి భయాందోళన చెందవద్దని కుటుంబానికి భరోసా కల్పించారు. ప్రభుత్వం నుండి డబుల్ బెడ్‌రూమ్ ఇంటి నిర్మాణాన్ని మొదటి విడుతలోనే అందిస్తామన్నారు. అంతేగాక తగిన ఆర్థిక సహాయం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తినాయక్, కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, తూటి శ్రీనివాస్, జున్నుతుల రాంరెడ్డి, కృష్ణచైతన్య, నర్సింహారావు, శ్రీధర్‌రెడ్డి, ఉపేందర్, గఫర్, కుండె మల్లయ్య, కిషన్‌నాయక్, కోరె రమేష్, వీరు, కిష్టు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతిభ కనబరిచిన చిన్నారి షణ్ముఖ

**కాటారం, జనవరి 21, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బత్తుల షణ్ముక అబ్బాకస్, మ్యూజికల్ ఛైర్‌లో అత్యంత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. కాటారం మండలంలోని పోతుల్వాయి శివారులో గల మాంటిస్సోరి పాఠశాలలో షణ్ముఖ 5వ తరగతి విద్యనభ్యసిస్తుంది. తల్లిదండ్రులు బత్తుల పుష్పలత- మహేష్‌ల ప్రోత్సాహంతో అబ్బాకస్‌లో ప్రథమ, మ్యూజికల్ ఛైర్‌లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకొని అందరి మన్ననలను చురగొంది. దీంతో పాఠశాల డైరెక్టర్ కామిడి వెంకట్ రెడ్డి, యాజమాన్యం, సిబ్బంది చిన్నారి షణ్ముఖను అభినందించి మెడల్‌ను అందజేశారు. ఈసందర్భంగా షణ్ముఖ ప్రతిభ కనబర్చడం పట్ల రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు అభినందించారు. షణ్ముఖ రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో రాణించి అందరికీ మంచి పేరు తీసుకువచ్చి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# మేదరి(మహేంద్ర) సంఘం రాష్ట్ర ఎన్నికలు వాయిదా...

## వెల్లడించిన జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ



**భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త**
హైదరాబాద్ పట్టణంలో నేడు జరుగనున్న మేదరి సంఘం రాష్ట్ర ఎన్నికలు వాయిద పడ్డట్లు జయశంకర్ భూపాలపల్లి మేదరి(మహేంద్ర) సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ శనివారం తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన బాధ్యులు పులి రాజన్న వెల్లడించినట్లు వారు తెలిపారు. కావున జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బాధ్యులు ఎన్నికల్లో పాల్గొనేందుకు వెళ్లకుండా వారు ప్రయాణాన్ని నిలుపుదల చేసుకోవాలని రాష్ట్ర బాధ్యుల సూచనల మేరకు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కావున జిల్లాలోని సంబంధీకులు గమనించి అందరికీ సహకరించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు వారు వెల్లడించారు. ఈసమావేశంలో వారితో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులు రేపాల లక్ష్మయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాయలింగు, జిల్లా కోశాధికారి పర్ల రమేష్, కాటారం, భూపాలపల్లి, మల్హర్‌రావు(తాడిచర్ల), గణపురం మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాడి రాజయ్య, మదిర రమేష్, గైని చంద్రశేఖర్, మసున సంపత్, రేపాల రమేష్, రేపాల రాజశేఖర్, చంద ప్రసాద్, కూచనపల్లి శ్రీధర్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేపాల వేణుగోపాల్, చింత రాజు, యువజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏకుల సాగర్, చిలువేరు శ్రీధర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, ఉపాధ్యక్షురాలు పాడి సరోజన, ప్రధాన కార్యదర్శి రేపాల వెంకటమ్మ, మేదిరి సంఘం సీనీయర్ నాయకులు, యువజన సంఘం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అనవసరమైన కేసులకు దూరంగా ఉండాలి

## ఎడిఈ అశోక్, ఎఈ లక్ష్మన్ నాయక్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 21:**
మండల కేంద్రంలోని దామెర గ్రామంలో పావర్ సబ్‌స్టేషన్ అధికారులు ఎడిఈ అశోక్, ఎఈ లక్ష్మన్ నాయక్ ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సంధర్బంగా అనాధికారికంగా వినియోగిస్తున్న 36 కనెక్షన్లను గుర్తించి డిడిలు చెల్లించి అదికారికంగా ఉపయోగంచుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీలు కులం దృవీకరణ పత్రం ఆధార్ కార్డ్ సమర్పిస్తే 850 రూపాయలకే మీటరును అమరుస్థామని కరెంటు చోరీలకు పాల్పడకూడదని తెలిపారు. కరెంటు బావుల వద్ద కరెంటు ప్రమాదాలు జరగకుండా కెపాసిటర్లు వినియోగించు కోవాలని సూచించారు. ఇంకనూ 150 వరకు నూతన కనెక్షన్లకు డిడిలూ కట్టాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మేన్ బాలరాజు, గ్రామ ఎంపిటిసి గొర్రె ఆదాం, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కర్రె నారాయణ వర్ధంతి సంధర్బంగా అన్నదాన కార్యక్రమం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 21:**
మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో బుద్దిస్ట్ విద్యావంతుడు గోపాల్‌పూర్ రైతు సహాకార సంఘం వ్యవస్థాపకులు కార్మిక కర్షక అభివృద్ధి ప్రదాత శ్రీ కర్రె నారాయణ 4వ వర్ధంతి సంధర్బంగా వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన సతీమణి లక్ష్మి తులసి తన భర్త చిత్ర పటానికి జడ్పిటిసి మారెపల్లి సధీర్ కుమార్, గోపాల్ పూర్ ఎంపిటిసి యశోద రాజేశ్వర్ రావు తదితరులు పూలమాల వేసి స్థానిక సహృదయ వృద్ధాశ్రమం, గోపాల్ పూర్‌లోని వృద్దులకు వికలాంగులకు అన్నం వితర చేసి పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



# కొత్తకొండ విద్యార్థులు జాతీయస్థాయిలో గుర్తింపు

## జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 21:** మండలంలోని కొత్తకొండ విద్యార్థులు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయం అని జడ్పి చైర్మన్ సధీర్ కుమార్ అన్నారు. శనివారం కొత్తకొండ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం సనీతా రాణి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో జడ్పి సధీర్ కుమార ముఖ్య అతిదిగా నాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విధ్యార్థులు కలరింగ్ కార్టూన్, మేకింగ్ గ్రీటింగ్ కార్డు టాటూ కొల్లాస్ తయారీలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి 12 మంగారు పథకాలు 6వెండి పథకాలు, 6 రాగి పథకాలు సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. విధ్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేసి విధ్యార్థులను తీర్యి దిద్దిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ఘనతలు విద్యార్థులు సాదించడంతో ప్రవైవేట్ పాఠశాలలను వదిలి ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులు చేరే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు వన్నె తెచ్చిన విధ్యార్థులను వారిని తీర్యిదిద్దిన ఉపాధ్యాయులను పాఠశాలపై ప్రత్యేక శ్రద్ద చూపిన హెచ్ఎం సునితా రాణిని అభినందించిరు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి స్థానిక సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, ఎంపిటిసి యాటపోలు రాజమణి శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ మాడిశెట్టి శారద కుమారస్వామి, పాఠశాల బృందం విధ్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# కంటి వెలుగుతో ప్రతి కుటుంభంలో వెలుగులు

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ఖిల్లా వరంగల్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 40వ డివిజన్ ఉర్సు సిఆర్సి భవన్‌లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణ ఏర్పడటమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, కంటి చూపు మందగించినవారు కంటి పరీక్షలు చేయించుకొని కళ్లజోళ్లు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అవసరమైన వారికి శస్త్రచికిత్స కూడా ఉచితంగా చేసి కళ్లద్దాలను అందచేస్తామన్నారు. అనంతరం తాను కూడా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేసుకొని కళ్లద్దాలను తీసుకున్నానని వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్లి రవి, డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఆర్పీలు, అంగన్వాడీలు, వైద్యాధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**పోచమ్మమైదాన్, ప్రభాతవార్త:** ఆర్‌యుపిపిటీఎస్ రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ వరంగల్ జిల్లా రాష్ట్ర క్యాలెండర్, జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను కార్యాలయంలో వరంగల్ విద్యాశాఖాధికారి వాసంతి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో చేపట్టిన పనులలో విజయం చేకూరి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ యాదగిరి, జిల్లా అద్యక్షులు కక్కెర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి పోతుల మురళీధర్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆకుల అశోక్, జయరామరాజు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు లింగమూర్తి మహిళ ప్రతినిథి బాల నిర్మల, ఇందిరా హన్మకొండ ప్రధాన కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేడ్కర్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 21:** మండలంలోని డా.బిఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద తెలంగాణ అంబేడ్కర్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేసినట్లు మండల అధ్యక్షుడు ఆర్య రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, రాష్ట్ర కమిటి సభ్యుడు మేకల చేరాలు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అంబాల ఆనంద్, నాయకులు యేణిగుంట్ల సాంబయ్య, శనిగరం వెంకటేశ్, అంబాల సమన్, రవి, నరేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# తూర్పులో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్:** వరంగల్ మహానగరంలోని పలు డివిజన్లలో మృతి చెందిన కుటుంబాలను శనివారం వరంగల్‌తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరామర్శించారు. ఇందులో భాగంగా 24వ డివిజన్‌కు చెందిన ఉప్పల రవి తండ్రి ఉప్పల కొమ్మాలు ఇటీవలే మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి కొమ్మాలు చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం 18వ డివిజన్ లేబర్ కాలనీకి చెందిన సిలువేరు హెరాల్డ్ ఇటీవలే కాలికి శస్త్రచికిత్స జరగగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 27వ డివిజన్ అబ్బనికుంటకు చెందిన నల్ల చంద్రమౌళి ఇటీవలె మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చంద్రమౌళి చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్లు ఆకుతోట తేజస్వినీ శిరీష్, చింతాకుల అనిల్, వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్లు కుందారపురాజేందర్, డివిజన్ అధ్యక్షులు శివరాజ్, పోలేపాక యాకూబ్ డివిజన్ ముఖ్యనాయకులు సోను మదన్ కిరణ్ కుమార్, కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.





# వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పని సరిగా ఉండాలి



## కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 21:** వాహన దారులు ప్రయానం చేసే క్రమంలో వాహనాలకు తప్పని సరిగా నెంబర్ ప్లేట్ ఉండేలా చూసుకోవాలని కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్ అన్నారు. ఎల్కతుర్తి మండలంలోని పలు కూడల్లలో స్థానిక సిఐ శ్రీపివాస్ ఆద్వర్యంలో వాహనాల తనికీల్లో బాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమాన విదించారు. ఈ సంధర్భంగా ఎసిపి మాట్లాడుతూ వాహనాలు నడిపే క్రమంలో వాహనాలకు ఇన్సూరెన్స్, పోల్యూషన్, హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లాంటి సరైన దృువ పత్రాలు ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వ కూడదని ఒకవేల మైనర్లు వాలహనాలు నడిపి పట్టుపడితే వాహన యజమానికి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపే క్రమంలో అనుకోకుండా ప్రమాదాలు జరిగితే ఆక్సిడెంట్ ఎవరు చేశారో అర్థం కాదని అలాంటప్పుడు ప్రమాదంకు గురి అయిన వారికి ఆక్సిడెంట్ చేసిన వారికి ఇరువురికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేష్, సబ్బంది హెడ్ కానిస్టేబుల్ కుమార స్వామి, రవికుమార్, కానిస్టేబుల్లు వెంకన్న, వలి, సోమేశ్వర్ నాయక్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న హుండీ లెక్కింపు

## ఆలయ ఈవో కిషన్ రావు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 21:** మకర సంక్రాంతి పర్వదినం సంధర్భంగా మండలంలోని కొత్తకొండ వీరభద్ర దేవస్థానం హుండీ లెక్కింపు ఈ నెల 30న జరుగుతుందని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. అంగ రంగ వైభవంగా నిర్వహించిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రజల తండోపతండాలుగా దర్శించకున్నారని ఈ ఉత్సవాలు స్థానిక ప్రజా ప్రతిరిదులు, శానిటేషన్, ఆలయ అభివృద్ధి కమిటి ముఖ్యంగా పోలీస్ అదికారుల సహాయంతో ఘనంగా నిర్వహించామని అన్నారు. బ్రహ్మోత్సవాల సంధర్భంగా భక్తులు సమర్పించుకున్న కానుకలు లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.



# ఆటో కార్మికులకు అండగా ఉంటాం

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ఖిల్లా వరంగల్, జనవరి 21, ప్రభాతవార్త:** ప్రతి రోజు కుటుంబాన్ని పోషించుకోవడం కోసం ఆటో కార్మికులు ఎంతో శ్రమపడుతున్నారని, అలాంటి వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శనివారం నగరంలోని చమన్ ఆటో అడ్డా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ట్రాఫిక్ పోలీసులతో, ఆటో ఫైనాన్స్ వారితో పాటు లేబర్ అధికారులతో ఈ నెల 25న రాజశ్రీ గార్డెన్‌లో సమావేశం ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశానికి కార్మిక సంఘాలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షులుగా బోగి సురేష్, తాడు అధ్యక్షులుగా ఇమిడిశెట్టి రాజు, ఆటో అడ్డా అధ్యక్షులుగా గద్దల బాబు, కార్యదర్శి యల్లా గౌడ్, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# అంబీర్ శ్రీకాంత్ సేవలు మరవలేనివి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 21:**



మండలంలోని ధామెర గ్రామానికి చెందిన అంబీర్ శ్రీకాంత్ సేవలు మరవలేనివని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆయన ప్రథమ వర్ధంతి సంధర్భంగా పార్టీ నాయకులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, ఉప సర్పంచ్ కడార బిక్షపతి, యూత్ అధ్యక్షులు రమేశ్, ప్రదాన కార్యదర్శి రాజ్ కుమార్ ఆద్వర్యంలో వృద్దులకు వికలాంగులకు అతని సేవలు గుర్తిస్తూ పండ్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అవినీతిపై విచారణ చేపట్టాలి



**జఫర్‌గడ్, జనవరి21 ప్రభాతవార్త :** జఫర్‌గడ్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ అభివృద్ధి నిధులను దుర్వినియోగంపై విచారణ వెంటనే చేపట్టాలని పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మొగిలిపాక నరసింగం, ఎంపీటీసీలు జ్యోతి రజిత, యాకయ్య, స్రవంతి, మొగిలి అన్నారు. శనివారం మండలకేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీఏసీఎస్ వైస్ చైర్మన్ మొగిలిపాక నరసింగం అధ్యక్షతన సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 2019 నుంచి 2022గ్రామాభివృద్ధి నిధుల నుంచి సర్పంచ్, ఉపసర్పంచ్, సంబంధిత అధికారులు కలిసి సుమారు 25లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన డబ్బులు కాజేసినట్లు అఖిలపక్షం దృష్టికి వచ్చిందన్నారు. ఈ అవినీతిపై జిల్లా అధికారులు సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. వెంటనే విచారణ చేపట్టని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో విడతలవారీగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు కుక్కల ఎల్లయ్య, కాట సుధాకర్, కుక్కల సారంగం, మాత్రాసి రమేష్‌బాబు, ఎండి. అయేషా, టి. కొమురమ్మ, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ కన్నా సోమశేఖర్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, కుల్లరాజు, సీపీఎం కార్యదర్శి రాపర్తి సోమయ్య, ఎస్‌కె. ఇక్బాల్, శ్రీనివాస్, సీపీఐ నాయకులు సతనయం, మాజీ ఎంపీటీసీ తాటకాయల ఎల్లయ్య, తాడం కుమార్ పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బీఎల్‌వర్మకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ నాయకుల వినతి



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి21 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ కొరకు బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలని, ఈవిషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలని కోరుతూ మండలంలోని పాముసూరు గ్రామంలో కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బీఎల్. వర్మకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు వినతిపత్రం అందచేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్దత విషయంలో బీజేపీ ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు. తాము అనుకూలమంటూనే కేంద్రం అవలంభిస్తున్న తీవ్రమైన నిర్లక్ష్య వైఖరి మానుకోవాలన్నారు. కేంద్రం అవలంభిస్తున్న నాన్చివేత ధోరణిని ప్రశ్నిస్తూ ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి వర్గీకరణ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. వర్గీకరణ బిల్లుపెట్టే ఒక స్పష్టమైన కార్యాచరణను ప్రకటించి చిత్తశుద్ధిని నిలుపుకోవాలని ఫిబ్రవరిలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే చట్టబద్దత కల్పించి తమకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నేతలు రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్, ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్, ఎంఎస్పీ జిల్లా కో ఇన్‌చార్జి జేరిపోతుల సుధాకర్, నియోజకవర్గ ఇన్‌చార్జి సందెన రవీందర్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు కొడిదేటి కుమార్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇనుముల అనిల్, మచ్చ అబ్బయ్య, నలిమెల నాగరాజు, మండల ఇన్‌చార్జి చాడ ఏలియా, ఆరూరి శ్రీనివాస్, గోవిందు ఇసాక్, గాదె శ్రీధర్, సుంచు సురేందర్, బద్దుల నగేష్, తాళ్లపల్లి ఎల్లయ్య, జీవన్‌కుమార్, పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి వర్మకు ఘనస్వాగతం



**జనగామ టౌన్, జనవరి21 ప్రభాతవార్త :** కేంద్రమంత్రి బీఎల్. వర్మ జనగామ మీదుగా వరంగల్ వెళ్లుతున్న సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రికి ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈసందర్భంగా బీఎల్. వర్మ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వం అని తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రనాయకులు గాడిపల్లి ప్రేమలతారెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, శివరాజ్‌యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్త, శ్రీనివాస్, కొంతంశ్రీనివాస్, మహిపాల్, సంపత్, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు వేజ్‌బోర్డు తెచ్చే విషయంలో జాతీయ సంఘాలు విఫలం

**- టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి**



**కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:** ఉద్యోగులకు వేజ్‌బోర్డు తెచ్చే విషయంలో జాతీయ సంఘాలు విఫలమయ్యాయని, పసలేని విమర్శలు చేస్తూ ఉద్యోగుల ముందు కుప్పిగంతులు వేస్తున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా గౌతంఖని ఓపెన్‌కాస్ట్, పీవీకే 5 షాఫ్ట్‌లో పిట్ కార్యదర్శులు చెరిపల్లి నాగరాజు, చిలక రాజయ్య అధ్యక్షతన ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ సంఘాలు ఆత్మవిమర్శన చేసుకోవాలని, ఉద్యోగులకు ఏమీ సాధించి పెట్టారో తెలపాలని, గతంలో మీ పెద్ద నాయకులు సాధించినవి మీరు పోగొట్టి ఉద్యోగులకు అన్యాయం చేసిందే కాకుండా టీబీజీకేఎస్ సాధించిన ఎన్నో హక్కులను జాతీయ సంఘాలు సహించలేక కడుపు మంటతో ఉద్యోగులకు అన్యాయం చేస్తూ 18 నెలల్లో మీటింగ్‌ల మీద మీటింగ్‌లు పెట్టి కాలయాపన చేస్తూ ఉద్యోగులను మభ్యపెడుతూ 50 శాతం సాధిస్తామని చెప్పి 19 శాతానికి జాతీయ సంఘాలు చతికిల పడ్డాయన్నారు. ఈ సమావేశంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, మురాద్, విప్లవరెడ్డి, లింగాల జోసెఫ్, గోపు కుమార్, భీముడు, నిమ్మల రాజేశ్వరరావు, జల్లి కిరణ్, శనగరపు శంకర్, సకినాల సమ్మయ్య, బుడిగ రాజేశ్వరరావు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**కొత్తగూడెం, జనవరి 21 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని టీబీజీకేఎస్ రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం కోరారు. గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ సమక్షంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రధానంగా మ్యాన్ రైడింగ్‌ను కార్మికులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, దీనికోసం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకురావాలని కోరారు. దీనికి స్పందించిన మేనేజర్ మ్యాన్‌రైడింగ్‌ను ఏర్పాటు చేయడానికి కార్మికులు సహకరించాలని, దీనికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ షాకీర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ అనీల్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సక్రు, మోహన్, సవీర్, కృష్ణయ్య, శ్రీనివాస్, రాంమోహన్‌లు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# మీకు అండగా నేనుంటాను..

**-జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి**



**లింగాలఘణపురం, జనవరి21 ప్రభాతవార్త :** మీకు అండగా నేను ఉంటానని లింగాలఘణపురం జడ్పీటీసీ, బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు గుడివంశీధర్‌రెడ్డి అన్నారు. లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో పర్యటించిన బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ఇటీవల గ్రామంలో ఎండి. జాని అనారోగ్యంతో మృతిచెందగా శనివారం వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించి రూ.5వేలు ఆర్థికసహాయం అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే గ్రామంలో గొరిగెశ్రీనివాస్ ఆకస్మికంగా మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను గుడివంశీధర్‌రెడ్డి పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేసి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీతోపాటు నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దూసరి గణపతి, గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరస్వామి, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, సీనియర్‌నాయకులు నర్సింగ రామకృష్ణ, జెడీకల్ దేవస్థాన కమిటీ సభ్యులు కొత్తకొండ గోవర్ధన్, కాటం రాజశేఖర్, మండలపార్టీ ఉపాధ్యక్షుడు జెగ్గం ఆనంద్, మండలపార్టీ కార్యదర్శి వంగ సతీష్, ఎంపీటీసీ సిద్దు, నవాబుపేట కోదండరామస్వామి దేవస్థానం వర్కింగ్ కమిటీ చైర్మన్ తీగల శ్రీనివాస్, మండలపార్టీ యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, మైనార్టీ నాయకులు బబామియా, ఇమ్రానన, రియాజ్, యువనాయకులు కత్తి అజయ్, దామెర ప్రభాకరన, ఒరుగంటి రాజు, స్మార్ట్ వెంకట్, కడారి శ్రీకాంత్, గండి శ్రీకాంత్, జనగామ యాదగిరి, ఆశిష్ పాల్గొన్నారు.

# సొసైటీ భూమిని అక్రమంగా పట్టాచేసుకున్నవారిపై చర్యలు తీసుకోవాలి



**బచ్చన్నపేట, జనవరి21 ప్రభాతవార్త :** మండలంలోని కేశిరెడ్డి పల్లి, బోనకొల్లూరు కురుమ కులస్తుల పేరిట ప్రభుత్వం అందచేసిన అస్సైన్డ్ భూమిని సంంలోని ఒకరు అక్రమ పట్టా చేసుకున్నారని ఆరోపించారు. రెండు గ్రామాల కురుమ కులస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. శనివారం బోనకొల్లూరు, కేసిరెడ్డిపల్లి కురుమ కులస్తులు జక్కుల రాజయ్య, బాల లింగయ్య, మీస శ్రీనివాస్ మాట్లాడుతూ కేసిరెడ్డిపల్లి శివారు పరిధిలోని 268సర్వే నంబర్‌లోని 12ఎకరాల అస్సైన్డ్ భూమిని 1975లో ప్రభుత్వం గొల్లకురుమల సొసైటీ పేరిట గొర్రెల మేకల పెంపకాలకు గాను రెండు గ్రామాల కురుమ కులస్తుల పేరిట భూమి పట్టా ఇచ్చిందన్నారు. ఇలా కొంతకాలంగా రెండు గ్రామాల కురుమలు ఇట్టి భూమిని గొర్రె జీవాల మేపకానికి ఉపయోగంలో ఉందన్నారు. ఇదిలా ఉండగా సొసైటీ సభ్యులకు తెలువకుండా సంఘంలో ఒకరు బాధ్యులుగా ఉన్న ఒక సభ్యుడి కుటుంబ సభ్యులు ఆర్ఓఆర్‌లో వీఆర్వో ద్వారా అక్రమ పట్టా చేసుకుని ఇట్టి భూమిపై రైతుబంధు ఎనిమిది లక్షల మేరకు కెనాల్ కాలువ పోగా డబ్బులు సైతం కాజేసినట్లు ఆరోపించారు. ఈ విషయంపై బోనకొల్లూరు, కేశిరెడ్డిపల్లి సంఘం సొసైటీ సభ్యులు న్యాయంకోసం రెవెన్యూ, పోలీసులను ఆశ్రయించినట్లు విచారణ జరిపి అక్రమ పట్టాను తొలగించి సొసైటీ పేరిట పట్టా చేయాలని సంఘం సభ్యులు కోరుతున్నారు. ఇట్టి సమస్యపై ఫిర్యాదు చేసిన వారిలో కురుమ కులస్తులు జక్కుల మల్లయ్య, జక్కుల బాల లింగయ్య, కె. ఐలయ్య, సత్యనారాయణ, బండారిరాజయ్య, జక్కుల కనకయ్య, జక్కుల నవీన్, శ్రీనివాస్, బాలమల్లు పోశయ్య, నరసింహులు, 50మంది మేరకు సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# రూ.3.25లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12మంది బాధితులకు మంజూరైన రూ.3.26లక్షల సిఎం ఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ గొర్రె సాగర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పిఏ ఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, సర్పంచ్‌లు చింతల శ్వేత-సుమన్, కర్రె మంజుల-అశోక్ రెడ్డి, నందికొండ కవిత-పాపిరెడ్డి, దుప్పటి రజిత-శ్రీనివాస్, ఎంపిటిసీలు కట్కూరి పద్మ-నరేందర్, చేరాల సౌభాగ్య-సదానందం, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్, మెరుగు సంపత్, గుండా రవీందర్, పొంగ్రాల వీరస్వామి, బుర్ర శ్రీధర్, పెరుమాండ్ల రవీందర్, పిట్ల సురేష్ బాబు, రమణాచారి, ఆరేపల్లి సమ్మయ్య, రాజేందర్, ప్రశాంత్ రెడ్డి, రాజు, జంపయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కార్యలెండర్‌ను ఆవిష్కరించి సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామాల్లో పంపిణీ చేశారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త

చిట్యాల మండలకేంద్రం శివారు వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పోలోజు రమేష్ చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి శ్రీనివాస చారి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.2వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట రాష్ట్ర ఉపాధ్యక్షుడు శృంగారపు రంగాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణువంక శ్రీనివాసాచారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకునూరి సతీష్ చారి, మండల అధ్యక్షుడు వేమునూరు సదానంద చారి తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు జెడ్పీటీసీ పరామర్శ



చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలలో అనారోగ్యం భారిన పడి మృతి చెందిన మృతుల కుటుంబాలను జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ కామిడీ రత్నాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

-ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్




చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని అందుకుతండా గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, సుమారు 50మంది గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని పాసిగడ్డ తండాకు చెందిన లావుడ్య మోహన్(45)అనే వ్యక్తి మద్యం మత్తులో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మోహన్ అనే వ్యక్తి గత నెల 31న మద్యం మత్తులో క్రిమిసంహారక మందు సేవించినట్లు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు ఆకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకపోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి21 ప్రభాతవార్త :

నేడు ఆదివారం ఉదయం 11గంటలకు స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామశాఖ అధ్యక్షులు, ఎస్సీ,బీసీ మైనార్టీ యూత్ ఎన్ఎస్‌యుఐ గ్రామ అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈసమావేశంలో రాహుల్‌గాంధీ చేపట్టిన హాత్‌సే హాత్ జోడో అలాగే గ్రామగ్రామాన కాంగ్రెస్‌పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లడానికి ప్రణాళిక కోసం చర్చించడం జరుగుతుందని తెలిపారు. అన్ని గ్రామశాఖ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులతో కలిసి మాట్లాడి వారి సలహాలు, సూచనలు తీసుకుని ముందుకెళ్లే కార్యక్రమం ఉందని, కావున అధికసంఖ్యలో గ్రామశాఖ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని శిరీష్‌రెడ్డి కోరారు.

## మండలంలో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలి

శాయంపేట, జనవరి 21 ప్రభాతవార్త :

మండలంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని శనివారం యూత్‌కాంగ్రెస్ మండల నాయకులు మారపల్లి కట్టయ్య(క్రాంతి) డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వస్తున్న ప్రజలు పబ్లిక్ టాయిలెట్స్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో శనివారం రోజు వారాంతపు సంతకు నిత్యావసర సరుకుల కోసం అనేకమంది ప్రజలు వస్తారన్నారు. మరుగుదొడ్ల సౌకర్యం లేక మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని ఈసందర్భంగా వారు కోరారు.

## పరీక్షల విభాగంలో ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభించిన కేయూవీసీ



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :

ఆన్‌లైన్ దిశగా కేయూ పరీక్షల విభాగం మరొక ముందడుగు వేసింది. గతంలో ఆన్‌లైన్‌లో తీసుకవచ్చిన సేవలకు అదనంగా మరొక సేవను పరిశోధక విద్యార్థుల సౌకర్యార్థం ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి తీసుకవచ్చారు. ఈసందర్భంగా శనివారం వీసీ ఆచార్య టి.రమేష్ తన కార్యాలయంలో ప్రారంభించారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా పరిశోధక విద్యార్థులు పరీక్షల విభాగానికి తన పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథాన్ని నేరుగా సమర్పించకుండా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా పంపించవచ్చునని, సంబంధిత విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు పానల్‌ను కూడా ఆన్‌లైన్‌లో పంపవచ్చునని, సంబంధిత పరీక్షల విభాగ అధికారి పానల్ అప్రూవల్‌ను ఆన్‌లైన్‌లో తీసుకోవచ్చునని, సిద్ధాంత గ్రంథాన్నికూడా ఆన్‌లైన్‌లో ఎక్స్‌పర్ట్స్‌కు పంపే వీలుకూడా ఉంటుందన్నారు. సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించిన అనంతరం పరిశోధక విద్యార్థి సర్టిఫికెట్‌ను కూడా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని, గ్రంథ చౌర్యం కూడా ఆన్‌లైన్‌లో జరుగుతుంది, దీనికి సంబంధించిన రుసుము కూడా ఆన్‌లైన్‌లో చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ ఐటీ విభాగ విద్యార్థులు ఎస్.నితిన్, ఎస్.సంజయ్, వి.ప్రశాంత్‌రెడ్డి, జి.విక్రాంత్ తమ ప్రాజెక్టులో భాగంగా పూర్తిచేసినట్లు, వీరికి మెంటార్‌లుగా సీఎస్ఈ, ఐటీ అధ్యాపకులు ఎం.వాణి, డి.భాగనయలక్ష్మీ, సలోని, ఫాతిమా, రీక్షల వజ్రాగా ఉద్యోగి ప్రతాప్ వ్యవహరించినట్లు విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస్‌రావు, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మహమ్మద్ ముస్తఫా, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సదానందం పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి పదిశాతం నిధులు కేటాయించాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :



తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర కమిటీ, 2023-24కేంద్ర బడ్జెట్‌లో విద్యకు పదిశాతం, వైద్యానికి ఆరుశాతం కేటాయించాలని కేయూ ఇంజనీరింగ్ కాలేజీలో తెలంగాణ పౌరస్పందన వేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యకు, వైద్యానికి గత ఐదుసంవత్సరాలుగా బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తుందని, తద్వారా సామాన్య ప్రజలకు విద్య, వైద్యం అందకుండా పోతున్నాయన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పెట్టి విద్యార్థులపై ఫీజుల భారం పెంచుతున్నారన్నారు. అధ్యాపకులకు జీతాలు మాత్రమే చెల్లిస్తున్నారని, కొఠారి కమిషన్ ప్రకారం కేంద్రం బడ్జెట్‌లో విద్యకు పదిశాతం కేటాయించాలన్నారు. గత సంవత్సరం 2.64శాతం మాత్రమే కేటాయించారని, వైద్యంలో పేరుగొప్ప ఊరుదిబ్బలాగా అయుష్మాన్ భారత్ పథకం ఉన్నదని, కేటాయింపులు 2.1శాతం మాత్రమే సంతకాల సేకరణ రేపటి వరకు కొనసాగించి ప్రధానమంత్రికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, గడ్డం కృష్ణ, ఆర్‌డి.ప్రసాద్, అనిల్‌కుమార్, మధుకర్‌రావు, బ్రహ్మయ్య, రాజేశ్వరి, స్వప్న, వందన, వాణి, రమేష్, నవీన్, రవీందర్, లక్ష్మీ, ప్రసన్నరాణి, కల్పన, సంతోష్, విజయ్‌కుమార్, భాగ్యలక్ష్మీ, దయాకర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



**భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవన్‌లో చలో ఢిల్లీ పోస్టర్‌ను జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్ ఆద్వర్యంలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రత్నం కిరణ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం తెలంగాణలో ఉపాధి అవకాశాలు దక్కకపోగా అందరికి నాణ్యమైన ఉచిత విద్య ఉచిత వైద్యం అందించలేక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, న్యాయంగా తెలంగాణ ప్రజలకు దక్కాల్సిన కృష్ణా జలాల్లో వాటా దక్కక పోగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంను అడ్డుపెట్టుకొని భూదందాలకు పాల్పడుతుందని అన్నారు. ఈ క్రమంలో తెలంగాణ జన సమితి ఆద్వర్యంలో జనవరి 30, 31న ఢిల్లీలో కృష్ణా జలాల వాటా సాదనకై దీక్షను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, నాయకులు రాళ్లబండి బాపు, నీరంటి శ్రీదర్, దాసరి జనార్ధన్, రవి, శంకర్, రాజలింగు పాల్గొన్నారు.

# ఎన్నికలే ఎజెండా కాదు... కార్మిక సమస్యలు పట్టించుకోవాలి



**కొత్తగూడెం టౌన్, జనవరి 21 - ప్రభాతవార్త:**

2024 ఎన్నికల ఎజెండాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హడావుడి మొదలు పెట్టాయని, కార్మిక సమస్యలు పట్టించుకోకుండా వారి సమస్యలను పరిస్కరించకుండా ఎన్నికల కోసం పొత్తుల కోసం పాకులాడటం కాదని కార్మిక సమస్యల పరిష్కారం ధ్యేయంగా పోరాడాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం పిలుపునిచ్చారు. ఏరియాలోని బంగ్లోస్ ఏరియాలో రీజియన్ అధ్యక్షుడు కందగట్ల సురేందర్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ చెప్పిన విధంగా హామీలను నెరవేర్చాలని, ఎన్నికల్లో గెలవడానికి నెరవేర్చలేని హామీలు ఇవ్వడం సరికాదని, ప్రజలు ఇవి గమనించాలని, వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరరావు, మోత్కూరి మల్లికార్జున్‌రావు, భూక్యా కిషన్, నాగమ్మ, మణెమ్మ, నాగమణి, అనీల్, శంకర్, రాజశేఖర్, రాజేశ్వరి, వెంకటమ్మ, లక్ష్మీలు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఔదార్యం

**-క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం పంపిణీ**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం, అదనపు జిల్లా టీబీ కంట్రోల్ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం క్షయ వ్యాధితో బాధపడుతున్న 75 మంది వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ చేతులమీదుగా వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కో.ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, జిల్లా అదనపు టీ.బీ కంట్రోల్ అధికారి జీ.శ్రీనివాస్ మాట్లాడుతూ .. క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని, 6 నెలలు సక్రమంగా మందులు వాడటం వలన, మంచి పౌష్టికాహారం తీసుకొనుట వలన తొందరగా కోలుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లింటి దేశప్ప, బొల్లి సూరిబాబు, వై.సూర్యనారాయణ, టీ.సిద్దులు, జీ.రాజారెడ్డి, పూర్ణచంద్రరావు, జీ.శంకర్‌రావు, భూపతిరావు, డీ.శ్రీనివాసరాజు, సిద్దారెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ప్రభుత్వ జోక్యం మితిమీరిపోయింది

**మణుగూరు ఏరియా ఫిట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ ర్ట్రాష ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి21:**

సింగరేణి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వ జోక్యం మితిమీరిపోయిందని, సింగరేణి సంస్థకు సుమారు రూ.25 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయిలు రావాల్సి ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలోని పీకే ఓసీ-2, మణుగూరు ఓసీ, కేసీహెచ్‌పీలో నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికుల జీత భత్యాల ఖర్చుల కోసం వేల కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి కంపెనీ రుణాలు తీసుకుందన్నారు. ఇదిలానే జరిగితే కంపెనీ బీఐఎఫ్ఆర్‌కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల వలన ప్రభుత్వ రంగం సంస్థలోని కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రం దేశంలోని బొగ్గు బ్లాకులను హోల్ సేల్‌గా అమ్మేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రిటైల్‌గా కాంట్రాక్టీకరణ చేస్తుందన్నారు. గోదావరి వరదలకు రూ.1000 కోట్లు, మెడికల్ కాలేజీకి రూ.500 కోట్ల చొప్పున సింగరేణి డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం తరలించుకుపోతోందని దీనిని ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన, చెప్పిన అన్ని రకాల హామీలు అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి గడువు ముగిసిందని, ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం చేస్తుందని బాధ్యతగల కార్మిక సంఘం హైకోర్టులో కేసు వేస్తే మూడు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు .

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్

**భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్యాలండర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ భవేశమిశ్రా, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ కూరాకుల స్వర్ణలత ఆవిష్కరించారు. అనంతరం సీఐ రాజిరెడ్డి, ఇతర అధికారుల సమక్షంలో క్యాలండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు కట్టా రాంచంద్రమూర్తి, నాయకులు పగడాల అయిలయ్య, జి పోచయ్య, రాజయ్య, దన్‌సింగ్, రాజమొగిలి, రామారావు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థానాలకు ఎదగాలి

**మొగుళ్లపల్లి, జనవరి 21, ప్రభాతవార్త**



బాలికలు తమ శక్తి సామార్ధ్యాలను పెంపోందించుకుని హక్కులను వినియోగించుకొని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రాజేంద్రప్రసాద్ విద్యార్ధులకు సూచించారు. శనివారం మండలంలోని కొర్కిశాల కేజివిబి పాఠశాలలో ఐసిడిఎస్ మహిళ శిశు సంక్షేమ శాఖ కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్ ఆద్వర్యంలో బాలికల దినోత్సతం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఎంపిపి యార సుజాతసంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన స్పందన, వ్యాయామ ఉపాద్యాయురాలు శ్రావణి గోల్డ్ మెడల్ సాధించటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, కళ్యాణి, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక సదూపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

**భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన కోర్టు సజావుగా నిర్వహించటం కోసం మౌళిక సదూపాయాలను కల్పించాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జీ నారాయణబాబు కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఆవరణలో కో ఆర్డినేషన్ మరియు క్రైమ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు జరిగిన కోర్టు సజావుగా సాగేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ నిర్మాణం, మౌళిక సదూపాయాల కల్పన, క్యాంటిన్, తదితర ఏర్పాటు చేయాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జీ జయరాంరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ రాంచందర్‌రావు, అడిషినల్ కలెక్టర్ కూరాకుల స్వర్ణలత, ఎస్పీ సురేందర్‌రెడ్డి, డిఎస్పీ రాంమోహన్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలి



*మహబూబాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:*
ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పతాక ఆవిష్కరణ కొరకు ఏర్పాట్లను సమర్ధవంతంగా నిర్వహించాలని, వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికారుల అవార్డుల ప్రధానోత్సవాలపై జిల్లా అధికారులకు సూచనలు చేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ శాఖల శకటాల ప్రదర్శనకు జిల్లా అధికారులు, అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటుచేసుకోవాలన్నారు. స్వాతంత్ర్య కార్యక్రమాలను పకడ్బంధీగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, శిక్షణ కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డీవో కొమురయ్య, డిఆర్డీఏ పిడి సన్యాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి

*మహబూబాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:*



జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు పరీక్షలను నిర్వహించే సిబ్బంది సమర్ధవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుండి చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాల పని తీరును సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలని కంటి వెలుగు పరీక్షలు నిర్వహించే సభ్యులు స్థానికంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, శిక్షణ కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డీవో కొమురయ్య, డిఆర్డీఏ పిడి సన్యాసయ్య, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, ఉప వైద్యాధికారులు అంబాల అంబరీష, ఉమాగౌరి, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మారని భరత్‌చందర్ రెడ్డి తీరు

### కాంగ్రెస్ పెద్దలకు బలరాం నాయక్‌ఫిర్యాదు

*మహబూబాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష హోదాలో కొనసాగుతున్న జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి తీరు పట్ల శనివారం హైద్రాబాద్‌లో గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ ఫిర్యాదు చేశారు. అలాగే గత కొంత కాలం నుండి భరత్ చందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తన ఇంటి నుండే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఇటీవల మరోసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన భరత్ చందర్ రెడ్డి పాత విధానంలోనే అవలంభిస్తూ పార్టీ కొత్త, పాత అంటూ వర్గాలుగా విభజిస్తూ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను పార్టీ పదవులు కట్టబెడుతున్నారన్నారు. భరత్‌చందర్ రెడ్డి తన నివాసమైన గడిలో ఉన్నప్పుడే కార్యకర్తలు పోవాలే తప్ప మిగతా సమయంలో రావద్దనే సమాచారమిస్తున్నారని, అంతేకాకుండా జిల్లాలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులకు భరత్‌చందర్ రెడ్డి గడిలోకి పోవాలంటే కొంత ఇబ్బందిపడుతున్నారని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు థాక్రే, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్కలకు మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీంతో అక్కడే ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో పాటు మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు భరత్ చందర్ రెడ్డి తీరు ఇంకా మారలేదా అని అసహనం వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టబోయే పాదయాత్రను మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని భద్రాచలం నుండి ప్రారంభించాలని భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్యతో పాటు రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఇతర నాయకులు కోరినట్లు తెలిపారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 21, ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో పిడి నర్మదకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి సౌకర్యాలు కల్పించాలని అందుకే మార్చి నెలలో 1, 2,3 తేదీలలో జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోతు సరోజన, మల్లికాంబ, ఇందిర, వసంత, సంధ్య, హిమబిందు, శ్రీలక్ష్మి, కనకలక్ష్మి, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 21, ప్రభాతవార్త:*



ప్రభుత్వం మోటార్ రంగానికి సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు జిల్లా అనుబంధ సంఘ మహాసభను బానోత్ లచ్చిరాం అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఫైనాన్సులు కట్టలేక కుటుంబ పోషణ భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.

కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఇప్పటికైనా మోటార్ రంగానికి ప్రత్యేక సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేయాలని డిమాండు చేశారు. అనంతరం ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొలిపాక ఐలయ్య, ఉపాధ్యక్షులుగా బొమ్మకంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అల్లి యాకాంబ్రం, కోశాధికారి బుడిగె నాగరాజుతో పాటు మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్, శంకర్, అనిల్, రవి, భిక్షపతి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



*మహబూబాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:*
ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల యొక్క సృజనాత్మకత శక్తిని వెలికితీయడానికి వారిలో ఉన్న ప్రతిభను గుర్తించడానికి ఈ కార్యక్రమం చక్కటి అవకాశమన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా మాలోత్ శ్రావణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనీష నిర్వహించారు. అదేవిధంగా 20 మంది ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోధ చేసి చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి రంజాన్ అలీ, జలగం వీరస్వామి, కవిత, చాగంటి ప్రభాకర్, వెంకట రమణ, టి. మురళీధర్ స్వామి, మంజు భార్గవి, సువర్ణ, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వృత్తిపట్ల నిబద్ధత సేవా భావం కలిగి ఉండాలి



*ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్*
దస్తావేజు లేఖరులు వృత్తి పట్ల నిబద్ధత,సేవా బావం కలిగి ఉండాలని ఉద్దేశ పూర్వకంగా తప్పులకు పాల్పడి ఉద్యోగులను ప్రజలను ఇక్కట్లపాలు చేయరాదని తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ ,స్టాంపులశాఖ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ,టిఎన్జి జిల్లా అద్యక్షులు ,ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్లరవి అన్నారు.శనివారం జిల్లాకేంద్రంలో జరిగిన జిల్లాదస్తావేజుల లేఖరుల సంక్షేమ సంఘం సమావేశానికి ముఖ్య అతిదిగా విచ్చేసి అ సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను ,డైరీని అవిష్కరించారు. మహబూబాబాద్‌లోని దస్తావేజు లేఖరులు ఐకమత్యంగా కలిసిమెలిసి ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అబినంద నీయమన్నారు. భవిష్యత్తులో ఇంకా అనేక మంచి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని కోరారు.జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం అద్యక్షుడు రావనబోయిన ప్రకాశ్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ బి రాజేష్,దస్తావేజు లేఖరులు అష్రప్,శ్రీధర్, యశ్వంత్, భరత్ ,సురేష్,మురళీ, అనిల్‌రెడ్డి, రాము,పృద్వీ, లింగమూర్తి,జనార్ధన్‌రెడ్డి,వినీలతో పాటు పట్టణంలోని స్వచ్చంద సంస్థలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇప్పించాలి



*మహబూబాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:*
జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ రైల్వే పాసులు ఇప్పించే విధంగా పార్లమెంటులో ప్రస్తావించాలని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవితకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ జర్నలిస్టుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందచేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కరోనా కంటే ముందు వరకు దేశంలోని జర్నలిస్టులందరికీ రైల్వే ప్రయాణ సౌకర్యం కల్పించిన కేంద్ర ప్రభుత్వం కరోనా తర్వాత సౌకర్యాలు ఎత్తివేయడంతో జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కల్లూరి ప్రభాకర్, గొర్రె చిట్టిబాబు, తేజావత్ రవి, గంట కృష్ణ, మారేపల్లి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో కాంట్రాక్టు పద్దతి ద్వారా నియామకాలు

*మహబూబాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:*
ఇటీవల ప్రభుత్వం జిల్లా కేంద్రంలో నెలకొల్పిన ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాలలో కాంట్రాక్టు పద్దతి ద్వారా విధులు నిర్వహించేందుకు ఉద్యోగాల నియామకాల కోసం ధరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన వెలువడింది. ఈ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకునేవారు జాతీయ మెడికల్ కౌన్సిల్, టీచర్స్ ఎలిజబులిటి క్వాలిఫికేషన్ ఇన్ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్ రెగ్యులేషన్ చట్టం 2002 నిబంధనలననుసరించి ఎంఎస్సీ నాన్ మెడికల్ విద్యార్హత కల్గి ఉన్నవారు మాత్రమే అర్హులు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాతో సహా సంబంధిత ధృవీకరణ పత్రాలు ఈ నెల 27 సాయంత్రం 5 గంటలలోపు వరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని కోరారు.

## పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం టాలెంట్ టెస్ట్

*నాగారం, జనవరి 21, ప్రభాతవార్త:*



పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసమే టాలెంట్ టెస్ట్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. నాగారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్ చిత్రలేఖన పోటీ నిర్వహించి కడియం సోమక్క చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిల్లలు పరీక్షల విషయంలో భయం పోగొట్టేందుకు ఒక పుస్తకం తయారు చేసి దేశవ్యాప్తంగా అన్ని బాషలలో విడుదల చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సబ్యులు అనంతుల సోమేష్, మగదొడ్ల రమేష్, కిరణ్, మేడబోయిన యాదగిరి, దీన్ దయాల్, ప్రధానోపాద్యాయులు వలస వెంకన్న, ఉపాధ్యాయులు సోమాచారి, రఫీ, నవీన్, శ్యాంసుందర్‌రెడ్డి, రఘు, సరిత తదితరులు పాల్గొన్నారు.

### ముస్లింల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం

*ఆలేరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో కొలనుపాక గ్రామానికి చెందిన వక్ఫ్ బోర్డు భూములను అన్యకృతం కాకుండా రక్షించాలని కోరుతూ ఆలేరు కొలనుపాక ముస్లిం అవాజ్ సంఘంల ఆధ్వర్యంలో శనివారం స్థానిక రహదారి బంగ్లా



నుండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రజాదర్బార్లో ఆలేరు ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబర్ 1646 1647 లోని 13 ఎకరాల 38 గుంటలు వక్ఫ్‌బోర్డు భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారని గతంలో ఈ భూమి విషయంలో హైకోర్టు తీర్పు వక్ఫ్‌బోర్డు అనుకూలంగా ఉన్నప్పటికి తీర్పును అమలు చేయడంలో రెవెన్యూ పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనివలన కోట్లాది రూపాయల విలువగల వక్ భూమి అన్యాక్రాంతమవుతుందని ఇట్టి విషయమై ఆలేరు ఎమ్మెల్యే స్పందించి భూమిని కాపాడాలని భూ కబ్జాలకు పాల్ప డుతున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆర్డీవో భూపాల్‌రెడ్డి ఫోన్లో మాట్లాడి ఇట్టి విషయాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎంఏ ఎజాస్ ఆలేరు అఖిలపక్ష కో కన్వీనర్ ఎండి సలీం, మాజీ ఎంపీటీసీ ఎండి బైనోద్దీన్, గ్రామ మస్జిద్ అద్యక్షులు సయ్యద్, మజర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు, ఆవాజ్ జిల్లా నాయకులు ఎండి బద్రుద్దీన్, ఎండి రఫీ, ఎండి అఖిల్, ఎండి గౌస్, ఎండి మహమ్మద్, పెరోజ్ రసూల్, ఎండీ ఖలీల్, కొలనుపాక గ్రామ ముస్లింలు మొహమ్మద్, ఉస్మాన్, ఎండి ఇమ్రాన్‌ఖాన్, సయ్యద్, అక్బర్, ఎండి పాషా, మహమ్మద్ ఉమర్, మహమ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ నయీమ్, మహమ్మద్ రసూల్, ఇమ్రాన్, మహమ్మద్ సమీర్‌గౌస్, పాషా, అన్వర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

### శివ స్వాములకు కొనసాగుతున్న అన్నదానం

*చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని వలిగొండ రోడ్డులో గల బాలాజీ రామకృష్ణ దేవా లయంలో శివ స్వాముల సన్నిదానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు ఎస్ఎస్ఆర్‌పై బిల్డర్స్ సహకారంతో సమకూర్చిన అన్నదానంను చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన పోషకులు సుబ్రమణ్యం, సురేందర్‌బాబు, రాములు, యాకుబ్, శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నరసింహ, శ్రీరాములు, తోటి రమేష్, తిగుళ్ల వెంకటేశం, కృష్ణ, స్వామిదాసు తదితరులున్నారు.

## ఐఎఫ్‌టియూ జిల్లా కార్మిక సదస్సును జయప్రదం చేయాలి

*తుంగతుర్తి, జనవరి 21, ప్రభాతవార్త:*



సంక్షేమ పథకాలు అమలుకై తిరుమలగిరి పట్టణంలో ఫిబ్రవరి 1న జరిగే జిల్లా కార్మిక సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఈర్లాల వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సదస్సు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. జిల్లా కార్మిక సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్‌టియు నాయకులు కరుణాకర్, వేర్పుల యాదగిరి, బొంకురి కృష్ణ, పరశురాం, అందే బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు షాదిఖానా వినియోగించాలి: సంతోష్

*ఆలేరుటౌన్, జనవరి 21, ప్రభాతవార్త:*



పేద ప్రజలకు షాదీ ఖానా వినియోగించాలని ఆలేరు మాజీ సర్పంచ్ దాసి సంతోష్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగే ప్రజా దర్బార్లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో ఉండే షాదీఖానను పేరు మర్చిపై ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌గా కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు వినియోగించుకొని వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని పేద ముస్లిం మైనార్టీ ప్రజలకు న్యాయం డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, కుతటి అంజన్‌కుమార్, ముద్దికొండ శ్రీకాంత్, కటకం బాలరాజు, సంతోష్, వినయ్, టింకు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

*మద్దిరాల, జనవరి 21, ప్రభాతవార్త:*

అధికారులు ప్రజాప్రతినిదులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతిని సమయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఎస్ఏ రజాక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీరాంరెడ్డి, తాశీల్దార్ అమీన్ సింగ్ ఎంపీడీవో సరోజ, మూవీ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం -డాక్టర్ వడ్డేపల్లి రవి

*నాగారం, జనవరి 21, ప్రభాతవార్త:*



నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి సైదులు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, చేను లత అనారోగ్యంతో మృతి చెందగా శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి మృతుల కుటుంబాలను సందర్శించి వారి మరణానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూజుల వీరయ్య, కన్నేబోయిన వెంకటబిక్షం, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దశరథ కొమ్ము యాగస్వామి, ఆవుల నరేస్, కొల్లిపాక సాయి తదితరులు పాల్గొన్నారు.

## కందగట్ల పాఠశాలలో స్వపరిపాలన

*ఆత్మకూర్ఎస్, జనవరి 21, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కందగట్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. 5గురు విద్యార్థులు వివిధ శాఖల అధికారులుగా 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేషదారణతో విధులు నిర్వర్తించారు. శృతి, శరణ్య, స్పందన, రమ్య, స్రవంతిలు అది .కారులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్‌లు పంపిణీ

*ఆత్మకూర్ఎస్, జనవరి 21, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గట్టికల్ ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి విద్యార్థిని చిన్నారి బండగొర్ల భవ్యశ్రీ పుట్టిన రోజు సందర్భంగా తండ్రి కీశే బండగొర్ల సుధాకర్ జ్ఞాపకార్థం శనివారం పాఠశాలలోని 55 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరుపారాణి, ఉపాధ్యాయులు రంగా జగన్, చిన్నారి తల్లి బండగొర్ల సుమలత తదితరులు పాల్గొన్నారు.




# పదోన్నతుల్లో 'అడక్వసీ' సరైందికాదు

గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త

ఉపాధా ్యయ పదోన్నతుల్లో రిజర్వేషన్ల పేరుతో అర్హులైన ఉపా ధ్యాయులపై ఉక్కుపాదం మోపే ప్రయత్నం చేస్తున్నారని, పదోన్న తుల వ్యవహారంలో అడక్వసీ అనే పదాన్ని తొలిగించి నియామక సమయంలో ఓపెన్ క్యాటగిరిలో ఎంపికైన ఎసీ ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కూడా ఓపెన్ క్యాటగిరిలోనే చేపట్టాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య డిమాండ్ చేసారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బాలో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియామక సమయంలో లేని అడక్వసీ అనే పదాన్ని పదోన్నతుల ప్రక్రియకు ఎందుకు వాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. పదోన్నతుల్లో 79 శాతం ఓసి బిసిలకే రిజర్వ్ చేసినట్లుగా ఎస్సీఎస్టీ ఉపాధ్యా యులను ఇందులోకి రాన్వినట్లుగా వ్యవహరిస్తున్నారని, ఓపెన్ క్యాటగిరీలోకి అందరు ఉపాధ్యా యులు వస్తారని అన్నారు. పదోన్న తుల్లో ఎస్సీఎస్టీ రిజర్వేషన్ నిష్ప త్తినే అమలు చేయాలని చూడడం సమంజసం కాదన్నారు. రాజ్యాంగ బద్ధంగా కల్పించబడిన హక్కులకు వక్రభాష్యం చెపుతూ ఎసీఎస్టీ ఉపాధ్యాయులకు అన్యా యం చేయాలని చూస్తున్నారన్నారు. కెజిబివి ఉపాధ్యాయులకు కూడా బదిలీలు చేపట్టి వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేసారు. గెస్ట్ టీచర్స్ అనే పదాన్ని తొలిగించి వారిని కూడా రెగ్యులర్ చేయాలన్నారు. జిఓనం. 317తో జరిగిన అన్యాయాన్ని సవరించి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు మోకాళ్ల వెంకన్న, మేడ వసంత, రజిత, చుంచ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు



జఫర్‌గఢ్, జనవరి 21 ప్రభాతవార్త :

అర్హులైన ప్రతీ ఒక్కరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు అవుతాయని ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామంలో డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపిక సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్‌బాబు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్లులేని వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ప్రతీకుటుంబానికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వస్తాయని, ఇల్లు రానివారు నిరాశపడకుండా సొంత స్థలం ఉన్న కుటుంబానికి మూడు లక్షల రూపాయల స్కీం వచ్చినప్పుడు అర్హులైన ప్రతీ ఒక్కరికి అవకాశం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వప్న, ఆర్ఐలు అనిల్, కృష్ణ, గ్రామకార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఎస్సీసెల్ కోఆర్డినేటర్‌గా రెడ్డెపాక సైదులు

లింగాలఘణపురం, జనవరి 21 ప్రభాతవార్త :



బీ ఆర్ ఎస్ పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియో జకవర్గం ఎసీ సెల్ కోఆర్డినేటర్‌గా మండలంలోని నవాబుపేటకు చెందిన రెడ్డెపాక సైదులను నియమించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. ఈసందర్భంగా సైదులు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధి కోఆర్డినేటర్‌గా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ వర్క్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, బూడిద రాజేశ్వర్, ఎండోమెంట్ వర్క్ చైర్మన్ తీగల శ్రీనివాస్, ముత్తినేని ఉపేందర్, చింతల వెంకన్న, బొల్లంపల్లి మహేందర్, బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ బృందం



నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలో శనిగరం గ్రామానికి చెందిన పొన్నం రవిగౌడ్ తల్లి సుగుణ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా మోకుదెబ్బ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు అనంతుల రమేష్‌గౌడ్ మృతురాలి స్వగృహానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి గన నివాళ్ళర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మోకుదెబ్బ మండల అధ్యక్షులు పెరుమాండ్ల రాజ్ కుమార్‌గౌడ్, తడక సారయ్యగౌడ్, పబ్బు సాంబయ్యగౌడ్, వీరోగిన సత్య ప్రకాష్‌గౌడ్, కొలగాని వికాస్‌గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్ ఇవ్వాలని రాస్తారోకో

నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు ఉచితంగా 24 గంటల ఉచిత కరెంటు అందిస్తామని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ హైవేపై రాస్తారోకో చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పైనాల అశోక్, ఇస్తారి శేకర్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, కార్యదర్శి జెట్టి రాంమూర్తి, నాయకులు చిట్యాల ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి అడ్డాలుగా ప్రభుత్వ కార్యాలయాలు

### లంచం ఇస్తేనే పనులు చేస్తున్న అధికారులు

### లంచాలు ఇవ్వకుంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే

మంగపేట జనవరి 21, ప్రభాతవార్త

ములుగు జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏపనులు కావాలన్నా ముడుపులు చెల్లించాల్సిందే ముడుపులు ఇవ్వకుంటే పనులకు బ్రేకులే పనులు కావాల్సిన వారు అధికారుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగాల్సిందే ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు కావాలంటే అధికారులను ప్రసన్నం చేసుకోనిదే పని కాదు, శుక్రవారం ఏటూర్‌నాగారం ఐటిడిఏ కార్యాలయంలో ఎసిబీ అధికారులు ఇద్దరు అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం సంచలనం రేపింది. ఇది కేవలం మచ్చుతునకే. ములుగు జిల్లాలో అవినీతి ఎరుగని ప్రభుత్వ కార్యాలయం ఉందా అంటే బూతద్దం పెట్టి వెతికినా కనిపించదనే చెప్పాలి. లంచాలు ఇవ్వనిదే ఫైళ్ళు కదలవు, లంచాలు తీసుకునే అధికారులు బాదితులను బాదించి, పీడించి, డిమాండ్‌గా లంచాలు వసూళ్ళు చేస్తున్నారు. ఇది జగమెరిగిన సత్యమే. చాలా మంది కాంట్రాక్టర్లు అధికారులకు లంచాలు ఇవ్వలేక వాళ్ళు పెట్టే బాదలు తట్టుకో లేక, ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. లంచాలు ఇవ్వకుంటే సుల్లో నాన్యత లేదని, సమయానికి పూర్తి కాలేదని, కొలతల్లో తేడా ఉందని అనేక కొర్రీలు పెట్టడం అధికారులకు పరిపాటే, ఈవిషయాలు సంబంధిత బాదితులు తెలుసుకుని బెబేలెత్తి వారు అడిగినంత సమర్పించు కుంటున్నారు. ప్రభుత్వ అధికారులకు వచ్చే లక్షల్లో జీతాలు సరిపోక కూలి పనులు చేసుకుంటున్న, వడ్డీలకు అప్పులు తీసుకు వచ్చిన వారి వద్ద నుండి లంచాలు తీసుకుని దర్జాగా విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు అవినీతి అధికారులు, ఇంత ధారునంగా తయారవుతున్నారు కొందరు అధికారులు. ములుగు జిల్లాలో ఏఒక్క ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి జరగడం లేదని ఒక్క అధికారి అయినా బహిరంగంగా చెప్పగలరా గ్రామ పంచాయితీలు, డిపీఓ, ఎంపీడిఓ, విద్యుత్, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఎఈలు, డిఈలు, జాతీయ ఉపాధిహామీ పథకం, వ్యవసాయశాఖ, చివరకు తపాలాశాఖలో ఇంకా ధారుణం ఈశాఖలో అవినీతి తాండవిస్తుంది వృద్దులు, వికలాంగులు, వితంతువులు వారి విధి సక్రమంగా లేక పోవడంతో ఎదో ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ డబ్బులతో కాలం వెల్లదీస్తున్నారు. చివరకు వారిని కూడా విడిచి పెట్టడం లేదు అవినీతి పరులు. వారి చిల్లర బుద్ది చూపుతున్నారు. పెన్షన్‌లో వచ్చే చిల్లర లబ్ది దారులకు ఇవ్వకుండా వారే నొక్కేస్తున్నారు. దేశంలో ఇదో కనిపించని పెద్ద అవినీతి, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్‌పై సంతకాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిందే అధికారులు అడ్డదారులకు అడ్డూ అదుపులేకుండా పోయింది. కొందరు అధికారులు డబ్బులు ఇవ్వనిదే పని కాదని బహిరంగంగానే చెప్తున్నారు. చేసేది లే, ఎవరికైనా చెప్తే పనులు కావని లంచాలు ఇవ్వడానికి బాధితులు ముందుకు వస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వారి పద్దతి మార్చుకుని లంచాలు తీసుకోవడం మానుకుని నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేయాలని, నిరు పేదలు ఎవరైనా కార్యాలయాలకు వస్తే వారి వద్ద నుండి లంచాలు తీసుకోకుండా వారికి సహాయం చేయాలని, వారికి స్వచ్ఛందంగా పనులు చేయాలని ములుగు జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల ముందు మేము లంచాలు తీసుకోమని బోర్డులు పెట్టిన రోజే అవినీతి అంతమవుతుందని ప్రజలు తెలుపుతున్నారు.

## కొమురయ్య జ్ఞాపకార్థం స్టేజిపై షెల్టర్ నిర్మాణం

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 21 ప్రభాతవార్త :



మండలంలోని నమిలిగొండ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీటీసీ రజాక్‌యాదవ్ తండ్రి పురుమాని కొమురయ్య జ్ఞాపకార్థం సుమారు 50వేల ఖర్చుతో పాఠశాల స్టేజిపై షెల్టర్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా శనివారం ఎంపీటీసీ రజాక్‌యాదవ్‌కు విద్యార్థులు, ఎస్ఎంసీ చైర్మన్, ఉపాధ్యాయ సిబ్బంది కృతజ్ఞతలు తెలియచేశారు.

## కంటి వెలుగు అమలుపై ఉన్నత అధికారుల సమీక్షా సమావేశం



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
కంటివెలుగు కార్యక్రమం అమలు తీరుపై శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వి, కమీషనర్ కుటుంబ సంక్షేమ శాఖ శ్వేతా మహంతి, జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్య అదికారులు, స్పెసల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించి నడిపిస్తున్నందున అందరిని అభినందించారు. శిబిరంలో నాణ్యమైన సేవలు అందించాలని దగ్గర చూపు లోపం ఉన్నవారికి అద్దాలు అదే రోజు అధించాలన్నారు. జిల్లాల వారీగా ఈ రెండు రోజులు నిర్వహించిన పరీక్షల వివరాలు, అందించిన కంటి అద్దాల వివరాలను అలాగే ఎదురైన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు ఆయా కేంద్రాలలోని పనితీరును సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో శాంతకుమారి మాట్లాడుతూ కోర్టు సముదాయాలు, కలెక్టరేట్ ప్రాంగణములు, పోలీస్ కమిషన్ నరేట్‌క్లబ్ ప్రాంతాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సమీక్షిస్తూ ప్రతి రోజు డాటా నమోదు సరిగ్గా చేయాలని ప్రోగ్రాం అదికారులు, స్పెషల్ అదికారులు, శిబిరములను సందర్శించాలని ఎప్పటికప్పుధు వైద్యాధికారులతో మాట్లాడుతూ ఏమైన సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాధికాధికారి డా. బి. సాంబశివరావు, సిపివో సత్యనారాయణరెడ్డి, డిఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, డీడబ్ల్యూవో సబిత, డిడిబిసి వెల్ఫేర్ ఆఫీసర్ రామ్‌రెడ్డి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. జానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా ముందంజ



### జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో జనగామ జిల్లా ముందంజలో ఉందని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. శనివారం జిల్లాపరిషత్ కార్యాలయంలో జిల్లాపరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అధ్యక్షతన జిల్లాపరిషత్ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజలకు చేరవేయడంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకవెళ్లతున్నామని మరింత వేగంతో పనిచేస్తామని అన్నారు. జిల్లాలో కంటివెలుగు కార్యక్రమం, వైద్య ఆరోగ్యసేవలు, ఇతర కార్యక్రమాలు విజయవంతంగా పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్నామన్నారు. జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైతుసేవలు, కరెంట్ సమస్యల పరిష్కారం, పౌరసరఫరాల సేవలు, విద్య, వైద్య ఆరోగ్యసేవలు, గ్రామాల్లో చేపట్టే వివిధ అభివృద్ధి పనులపై జిల్లాపరిషత్ సభ్యులు, ప్రజా ప్రతినిధుల సూచనలు, సమస్యలు ఉంటే పరిశీలించాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు, కరెంట్‌కు సంబంధించిన సేవల గురించి మన ఊరు మనబడి పనులు, పౌరసరఫరాల సేవలు, వైద్య ఆరోగ్యశాఖ సేవలు జిల్లాప్రజలకు ఎలాంటి సహాయం అయినా వెంటనే స్పందించి సేవలు అందించాలని సంబంధిత అధికారులను కోరారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత వేగంతో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జిల్లాపరిషత్ సభ్యులు జడ్పీటీసీలు, ఎంపీపీలు, జడ్పీసీఈవో ఎన్. వసంత, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్, డీఆర్‌డీవో పీడీ జి. రాంరెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎ. మహేందర్, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బి.ఎల్ వర్మ



**ఐనవోలు, జనవరి 21, ప్రభాతవార్త**
ఐలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయాన్ని కేంద్ర ఈశాన య్ ప్రాంత అభివృద్ధి, సహకారశాఖ సహాయ మంత్రి బి.ఎల్ వర్మ శనివారం సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మంత్రి బి.ఎల్ వర్మ వస్తున్న సమాచారం అందుకున్న ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. సా ్వమివారిని దర్శించుకున్నాక శేష వస్త్రాలు బహుకరించి తీర్దప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, వరంగల్ తూర్పు ఇంచార్జీ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, హన్మకొండ ఇంచార్జీ మురళీధర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు, బిజెపి హన్మకొండ జిల్లా కార్యదర్శి గుండేకారి కోటేశ్వర్‌రావు, కోశాధికారి బొల్లెపెల్లి మహేశ్వర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి నిర్మించాలి

### – సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. సుధాకర్ రెడ్డి

**మరిపెడ, జనవరి 21, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాల్టి కేంద్రంలో పార్టీ కార్యవర్గ సమావేశం మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్ అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మరిపెడ, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల సరిహద్దుల్లో ఉన్న గిరిజనులకు మెరుగైన వైద్యం కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్తితి ఏర్పడిందన్నారు. మున్సిపాలిటీలో సుమారు 20 వేల జనాభా ఉన్నందున తప్పని సరిగా వంద పడకల ఆసుపత్రి అవసరం ఉందన్నారు. అదేవిధంగా రెవెన్యూ డివిజ న్ కేంద్రంగా మార్చి, డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోగుల శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ, పాల్గొన్నారు.



# సొమ్ము కేంద్రానిది..! సోకు కేసీఆర్ కుటుంబానిది..!!

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 21 ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పాలనకు చరమగీతం పాడక తప్పదని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, సహకార శాఖసహాయ మంత్రి బీఎల్. వర్మ అన్నారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పామునూరు గ్రామంలో బీజేపీ వరంగల్ పార్లమెంటరీ కోకన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లోక్‌సభ ప్రవాస్ యోజన ప్రధానమంత్రి ఆవాస్‌యోజన అవగాహన సదస్సులో మంత్రి బీఎల్. వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా వరంగల్‌కు రెండవసారి రావడం జరిగిందన్నారు. తనకు వరంగల్‌తో మంచి సంబంధం ఏర్పడిందని తెలిపారు. ప్రపంచం మెచ్చుకున్న గొప్పనాయకుడు ప్రధాని మోదీ అని పేర్కొన్నారు. ఆయన దేశంలోని నిరుపేదల గురించి రాత్రింబవళ్లు కష్టపడుతున్నారన్నారు. పేదవారి గురించి అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకవచ్చారని, 2014కంటే ముందు దేశంలో ఇల్లులేని నిరుపేదలు చాలామంది ఉన్నారన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదవారు కలలో ఊహించని విధంగా కూడు, గుడ్డతో పాటు 3కోట్ల 60లక్షల ఇల్లు కట్టించి ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రానికి 2లక్షల 20వేల ఇల్లు మంజూరు చేస్తే కేసీఆర్ వాటిని పక్కదోవ పట్టించి తాను డబుల్‌బెడ్ ఇల్లు కట్టిస్తానని చెప్పి అక్కడక్కడ రోడ్లను అనుకుని ఉన్న గ్రామాల్లో కొసమెరుపుగా డబుల్‌బెడ్ ఇల్లు నిర్మించి ప్రచార ఆర్భాటాలు చేయడం జరిగిందన్నారు.

కానీ ప్రధాని మోడీ బలహీనవర్గాల వారికి ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్, మరుగుదొడ్లు, ఆయుష్మాన్ ద్వారా 5లక్షలు కార్డులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం 81కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యం ఇవ్వడానికి కేంద్రం సిద్దంగా ఉందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే తమది డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడుతుందని తెలిపారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ పాలన చేస్తుంటే ప్రధాని మోడీ ప్రజల మధ్య పాలన చేస్తున్నారన్నారు. సొమ్ముక్కడిది సోకొకడిది అనే చందంగా నిధులు కేంద్రం పంపితే కేసీఆర్ తన ఖజానా నింపుకుని రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడని విమర్శించారు. కేసీఆర్ కూతురు తెలంగాణ ఆడబిడ్డలను బతుకమ్మ ఆడమని చెప్పి ఆమె లిక్కర్ స్కాములు చేస్తుందని ఆరోపించారు. కిసాన్ సమ్మానన ద్వారా దేశంలోని రైతులకు ఆరువేలు అందిస్తున్న ఘనత ప్రధాని మోదీకి దక్కుతుందన్నారు. అబద్దాల మాటలు చెప్పే కేసీఆర్‌ను రానున్న రోజులలో గద్దె దింపి బీజేపీకి పట్టం గట్టాలని రాష్ట్రప్రజలను మంత్రి కోరారు. రానున్న రోజులలో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.

### రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్
### లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత
### కేంద్ర సహకార శాఖ సహాయమంత్రి బీఎల్. వర్మ






కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు, ప్రభారి వేముల అశోక్, పాలక్ వట్టిపెల్లి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, వరంగల్ లోక్‌సభ ప్రవాస్ యోజన ఇన్‌చార్జి ఉమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, రడపాక పవన్, యువమోర్చ జిల్లా నాయకులు పుండ్రు నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.